ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 14 ఫిబ్రవరి, 2026 | పేజీలు : 08



**నల్లగొండ అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే నల్లగొండ**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2





# నల్లగొండ మేయర్ పీఠం కాంగ్రెస్‌కే..

### 27 డివిజన్‌లో గెలుపొందిన కాంగ్రెస్..
### గట్టి పోటీ ఇవ్వలేకపోయినా బిజెపి.. బిఆర్‌ఎస్
### సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు..

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల కౌంటింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానలు కైవసం చేసుకుని తమ సత్తాను చాటింది. శుక్రవారం పట్టణం లోని ఆర్జాల బావి గోడౌన్‌లో నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించగా మొదటిగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. ఈ పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ అధికంగా ఓట్లు నమోదు అయ్యాయి. ఈ కౌంటింగ్ ప్రక్రియ హోరాహోరీగా కొనసాగింది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్యన గట్టి పోటీ నెలకొన్నది. నల్లగొండ కార్పొరేషన్‌లో 48 వార్డులకు కాంగ్రెస్ పార్టీ 27 వార్డులు గెలుచుకుని స్పష్టమైన ఆధిక్యం సాధించింది. బిఆర్‌ఎస్ 9 స్థానాలు, బిజెపి 4 స్థానాలు గెలుచుకోగా, ఎంఐఎం 2, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 4, స్వతంత్రులు 2 తరువాయి 2లో..

# ఫలించిన బీర్ల చతుర్ముఖ వ్యూహం

### యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 'హస్తం' హవా
### తొలిసారి వికసించిన 'కమలం'
### ఒక్క స్థానానికే పరిమితమైన 'గులాబీ'
### ప్రభావం చూపని స్వతంత్ర అభ్యర్థులు
### చైర్మన్‌గా గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్ ఎన్నిక లాంఛనమే!

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో అంతా ఊహించినట్లే జరిగింది. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పకడ్బందీ వ్యూహం ఫలించింది. పోలింగ్‌కు ముందే 10వ వార్డును ఏకగ్రీవం చేసి, స్థానిక బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఆయన రాజకీయంగా బలహీనపరిచిన విషయం తెలిసిందే. ఇక మొత్తం 11 వార్డులకు ఎన్నికలు జరగా, శుక్రవారం ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ 8+1 (పొత్తులో భాగంగా సీపీఐ గెలుపొందింది). బీజేపీ 2 స్థానాల్లో గెలిచి బోణీ కొట్టింది. మొన్నటి వరకు మున్సిపల్ లో అధికారం కొనసాగించిన బీఆర్ఎస్ కేవలం ఒకటే స్థానానికి పరిమితం కావడం గమనార్హం. కాంగ్రెస్ ముందుగానే ప్రకటించిన చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థుల ప్రభావం కనిపించలేదు.

**క్లీన్ స్వీప్ దిశగా 'బీర్ల' వ్యూహం..**

తాను నివాసం ఉంటున్న యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో మెజార్టీ స్థానాల్లో గెలవడం కాదు. మొత్తం 12 స్థానాల్లో గెలవడమే లక్ష్యంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య' చతుర్ముఖ వ్యూహం' పన్నారు. పనితనం.. సామాజికవర్గం.. ఆర్థిక నేపథ్యం వంటి అంశాల దృష్టిలో పెట్టుకొని ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా అంతర్గత సర్వేను చేయించారు. అందులో భాగంగానే స్థానికంగా గౌరవ ప్రదమైన ఓటు బ్యాంకు తరువాయి 2లో..

## నందికొండలో హస్తం సునామీ



2

# పోంచర్ల పోరులో హస్తం హవా

### హుజూర్‌నగర్, నేరేడుచర్ల పీఠాలు కాంగ్రెస్ కైవసం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా జరిగిన పోంచర్ల పోరులో అత్యధిక స్థానాల్లో స్పష్టమైన మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలిచి హస్తం హవా కనబర్చింది. హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ పీఠాలను కాంగ్రెస్ కైవసం చేజిక్కించుకుంది. హుజూర్‌నగర్ మున్సిపాలిటీ 28 వార్డులకు ఒక వార్డు ఏకగ్రీవంతో కలిపి కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలలో గెలవగా, కాంగ్రెస్ బలపర్చిన సిపిఐ, సిపిఎం స్థానాలను గెలుచుకుని విజయ కేతనం ఎగురవేసింది. ఇది ఇలా ఉండగా నాలుగు వార్డులలో టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవగా, మరో మూడు వార్డులలో స్వతంత్ర్య అభ్యర్థులు గెలుపొందడం జరిగింది. నేరేడుచర్ల మున్సిపాలిటిలో 15 వార్డులకు గానూ 9 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి నేరేడుచర్ల పీఠంను కైవసం చేసుకుంది. బిఆర్‌ఎస్ అభ్యర్థులు ఐదు స్థానాల్లో గెలుపొందగా, జనసేన పార్టీ అభ్యర్థి ఒకరు గెలిచారు.

**హుజూర్‌నగర్ మున్సిపల్‌లో గెలుపొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి**

1వ వార్డు మోదాల కామేశ్వరి సైదులు (కాంగ్రెస్)
2వ వార్డు కోడి జ్యోతి ఉపేందర్ (కాంగ్రెస్)
3వ వార్డు సువల తరువాయి 2లో..

## చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్, సిపిఐ కూటమి కైవసం

**కాంగ్రెస్ 06, సిపిఐ 01, బిఆర్‌ఎస్ 03, ఖాతా తెరవని బిజెపి**

వివరాలు 8లో

# మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

### 31 వార్డుల కైవసంతో తిరుగులేని విజయం

### 14 బీఆర్ఎస్, బిజెపి 1, ఏఐఎఫ్‌బీ 1, ఇండిపెండెంట్లు 1

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** 2వ పట్టణ సాధారణ ఎన్నికల్లో భాగంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ శుక్రవారం జరిగింది. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో మొత్తం 48 వార్డులు ఉండగా కౌంటింగ్ ప్రక్రియను అవంతీపురం మార్కెట్‌యార్డులో ఉదయం 8గంటలకు ప్రారంభం కాగా మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కింపు చేశారు. మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 241 ఉండగా కాంగ్రెస్‌కు 113, బీఆర్ఎస్‌కు 65, బిజెపికి 7, ఇండిపెండెంట్ 17, ఆమ్ ఆద్మీ 1, సిపిఎం11, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 1, నోటాకు 2, టీఎస్‌ఎల్పీ 1 రాగా తిరస్కరించబడినవి 3 ఉన్నాయి. అనంతరం వార్డుల లెక్కింపు మొదలు పెట్టగా తొలి రౌండ్ ఫలితం ఉదయం 11గంటలకు తెలిపారు. మొత్తం 48 వార్డుల్లో కాంగ్రెస్ 31 వార్డులు గెలుచుకోగా, 14 వార్డులు బీఆర్ఎస్, బిజెపి 1, ఏఐఎఫ్‌బీ 1, స్వతంత్రులు 1 గెలిచారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించి ఎన్నికల కౌంటింగ్‌ను పర్యవేక్షించారు.

**గెలిచిన అభ్యర్థుల వివరాలు...**

1వ వార్డు గడ్డం దీపిక(బీఆర్ఎస్), 2వ వార్డు గుడిసె జానకమ్మ (బీఆర్ఎస్), 3వ వార్డు బంటు పద్మ (కాంగ్రెస్), 4వ వార్డుపుట్టపాక శ్రీను (ఏఐఎఫ్‌బీ), 5వ వార్డురావూరి అరుణ(బీఆర్ఎస్), 6వ వార్డు ఆడోతు అశోక్(కాంగ్రెస్), 7వ వార్డు సందేశి రజిని(బీఆర్ఎస్), 8వ వార్డు ఆంగోతు చక్రపాణి(కాంగ్రెస్), 9వ వార్డు అవుత శ్రీనివాస్(కాంగ్రెస్), 10వ వార్డు తిరుమలగిరి గీత(కాంగ్రెస్), 11వ వార్డు మర్రి అంజిబాబు(బీఆర్ఎస్), 12వ వార్డు ధీరావత్ స్వర్ణ(కాంగ్రెస్), 13వ వార్డు తిరుమలగిరి వజ్రం(బీఆర్ఎస్), 14వ వార్డు వడ్డేపల్లి శ్రీను (బీఆర్ఎస్), 15వ వార్డు శ్రీజ(కాంగ్రెస్), 16వ వార్డు జన్నపాల సునీత(బీఆర్ఎస్), 17వ వార్డు నూకల కవిత(కాంగ్రెస్), 18వ వార్డు బూడిద సైదులు(కాంగ్రెస్), 19వ వార్డు ఎర్రమళ్ల దినేష్(బీఆర్ఎస్), 20వ వార్డు దేశిడి శ్రీలేఖ (కాంగ్రెస్), 21వ వార్డు నాగరాజు (బిజెపి), 22 వార్డు పద్మశెట్టి లక్ష్మీ (బీఆర్ఎస్), 23వ వార్డు ఎండి.ఇలియాస్(బీఆర్ఎస్), 24వ వార్డు తిరంశెట్టి సీత(బీఆర్ఎస్), 25వ వార్డు ఆడోతు మనోజ్(కాంగ్రెస్), 26వ వార్డు పొదిల నిక్షిత్(ఇండిపెండెంట్), 27వ వార్డు గొట్టిముక్కుల ఝాన్సీ(కాంగ్రెస్), 28వ వార్డు గంగుల భిక్షం(బీఆర్ఎస్), 29వ వార్డు షేక్ జావిద్(కాంగ్రెస్), 30వ వార్డు ఆలగడప విజయకుమారి(కాంగ్రెస్), 31వ వార్డు చిలుకూరి సుధా(కాంగ్రెస్), 32వ వార్డు మహమ్మద్ హమీదొద్దిన్, 33వ వార్డు షేక్ సాహేరా బేగం(కాంగ్రెస్), 34వ వార్డు దైద స్వప్న(కాంగ్రెస్), 35వ వార్డు దైద సోముసుందర్(కాంగ్రెస్), 36వ వార్డు అబ్దుల్లా (కాంగ్రెస్), 37వ వార్డు పెద్ది శ్రీను(బీఆర్ఎస్), 38వ వార్డు కోడిరెక్క భవాని(కాంగ్రెస్), 39వ వార్డు మహమ్మద్ అబ్దుల్ సలీం(కాంగ్రెస్), 40వ వార్డు మిట్టపల్లి శ్రీదేవి(కాంగ్రెస్), 41వ వార్డు గుడిపాటి శిరీష(కాంగ్రెస్), 42వ వార్డు సోమగాని చంద్రకళ(కాంగ్రెస్), 43వ వార్డు మహమ్మద్ షబానాబేగం(కాంగ్రెస్), 44వ వార్డు మలగం రమేష్(కాంగ్రెస్), 45వ వార్డు బంటు వెంకటేశ్వర్లు(కాంగ్రెస్), 46వ వార్డు బంటు శ్రీను(కాంగ్రెస్), 47వ వార్డు ఫరూకీ మహమ్మద్(కాంగ్రెస్), 48వ వార్డు పందిరి అనిత(కాంగ్రెస్)లు ఉన్నారు.



# ఫలించిన బీర్ల 'చతుర్ముఖ వ్యూహం'

(మొదటిపేజీ తరువాయి)

కలిగిన సిపిఐ పార్టీతో పొత్తు కుదుర్చుకున్నారు. సమస్యలు పునరావృతం కాకుండా.. ముందుగానే అభ్యర్థులను సమన్వయం చేసి చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. విప్ అయిలయ్య గడప గడప ప్రచారం కలిసొచ్చింది. అంతే కాదు, 10వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిని తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో.. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఈ పరిణామం ' కారు ' పార్టీని కుదిపేసి.. ఆదిలోనే బలహీనపరిచింది.

**అభ్యర్థుల ఎంపికలో బీఆర్ఎస్ బలహీనం**

గుట్ట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి ఈసారి కూడా చుక్కెదురైంది. 11 స్థానాల్లో పోటీ చేసిన గులాబీ పార్టీ కేవలం ఒక్క స్థానంలో మాత్రమే విజయం వరించింది. ఇదిలా ఉండగా, ఒక నాలుగు స్థానాల్లో మినహా.. మిగతా వార్డుల్లో బలమైన అభ్యర్థులను బీఆర్ఎస్ బరిలో నిలపలేదు, అసలు బలమైన అభ్యర్థులు దొరకలేదు అనే చర్చ కూడా ఉంది. ఒక వార్డులో బిఆర్ఎస్‌కు అసలు అభ్యర్థి దొరకపోవడం ఈ విమర్శకు బలాన్ని చేకూరుస్తుంది. ఈ అంశాన్ని ఉటంకిస్తూ.. కాంగ్రెస్ తన ప్రచారంలో బిఆర్ఎస్,బిజెపి ఒక్కటేనని.. వారిది చీకటి బంధం అంటూ చెప్పుకొచ్చింది. ఇక, తప్పుడు సమాచారంతో (వాస్తవ సమాచారం కాకుండా) పలువురు గొంగిడి దంపతులను తప్పుదోవ పట్టించారనే ఆరోపణ కూడా ఉంది. పలుచోట్ల మాజీ ఎమ్మెల్యేలు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే స్థాయి వ్యక్తుల ప్రచారం కూడా ప్రభావం చూపలేదు.

**గుట్టలో వికసించిన ' కమలం'**

ఆధ్యాత్మిక క్షేత్రమైన యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో తొలిసారిగా కమలం వికసించింది. రెండు స్థానాల్లో గెలిచి సత్తా చాటింది. మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రధాన పార్టీగా అవతరించింది. యాదాద్రి దేవస్థానంతో పాటు స్థానిక సమస్యలపై ఉద్యమించి బీజేపీ ప్రజలకు దగ్గరైంది. ఈ ఇద్దరు అభ్యర్థుల గెలుపులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్ లు అంతర్గతంగా కీలక భూమిక పోషించింది. పార్టీ శ్రేణుల సమన్వయం కూడా కలిసొచ్చింది.

**ప్రభావం చూపని 'స్వతంత్ర అభ్యర్థులు'**

గుట్ట మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో స్వతంత్ర అభ్యర్థులు ప్రభావం చూపలేకపోయారు. గెలుపోటములను ప్రభావితం చేయలేకపోయాయి. ఇదిలా ఉంటే గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు గెలుపొందారు. చైర్మన్ ఎన్నిక సమయంలో ఆ ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు అత్యంత కీలకంగా మారిన విషయం తెలిసిందే.

**చేజారిన చోటే.. బాధ్యతలు చేపడుతూ..**

గుట్ట మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచి అప్పటి అధికార ' కారు ' పార్టీకి షాక్ ఇచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి ఆలయ పునర్నిర్మాణానికి సంకల్పించిన తరుణంలో మున్సిపల్ తీర్పు స్థానిక గులాబీ నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. అధిష్టానం కూడా సీరియస్ అయింది. ఈ పరిణామాల నేపథ్యంలో అధికార బలం వినియోగించి.. ఎక్స్ ఆఫీషియో మెంబర్ల ఓట్లతో బిఆర్ఎస్ చైర్మన్ పీఠం సొంతం చేసుకుంది. దీంతో కౌన్సిలర్ వాణి భరత్ గౌడ్‌కు అవకాశం ' చేయి ' జారింది. 'పోయిన చోటే.. వెత్తుకోవాలన్న' అన్నచందంగా ఇప్పుడు యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా వాణి భరత్ గౌడ్ బాధ్యతలు స్వీకరించబోతున్నారు.

**ఆలేరులోనూ విజయ దుందుభి**

ఇటు యాదగిరిగుట్ట, అటు ఆలేరులోనూ అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకుంటుంది. అక్కడ బిఆర్ఎస్ బీజేపీలు కూడా ఖాతా తెరిచాయి. ఇదిలా ఉంటే పక్కనే ఉన్న జనగామలో కూడా విప్ బీర్ల అయిలయ్య ప్రచారం నిర్వహించిన వార్డుల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది.

# పోంచర్ల పోరులో హస్తం హవా

(మొదటిపేజీ తరువాయి)

నాగలక్ష్మి చంద్రశేఖర్ (కాంగ్రెస్)
4వ వార్డు దొంతిరెడ్డి పద్మారెడ్డి (కాంగ్రెస్)
5వ వార్డు యరగాని సుష్మామురళి (కాంగ్రెస్)
6వ వార్డు శీలం నాగమణి శ్రీను (సిపిఎం)
7వ వార్డు వల్లెపు నాగరాజు (బిఆర్ఎస్)
8వ వార్డు కోల ఉదయ్‌భాను (కాంగ్రెస్)
9వ వార్డు బొల్లెద్దు ధనమ్మ (కాంగ్రెస్)
10వ వార్డు చెన్నగాని సైదులు (సిపిఐ)
11వార్డు పులిచింతల వెంకటరెడ్డి (కాంగ్రెస్)
12 వార్డు అమరారపు ప్రవీణ్ (స్వతంత్ర
13 వార్డు చిన్నపంగు సావిత్రి (కాంగ్రెస్)
14వ వార్డు దగ్గుపాటి కవిత బాబురావు (స్వతంత్ర)
15వ వార్డు నల్లగొండ సుజాత శ్రీనాథ్ (బిఆర్ఎస్)
16వ వార్డు చిట్టిపోతుల భద్రమ్మ (బిఆర్ఎస్)
17వ వార్డు బెల్లంకొండ సంధ్య అమర్‌గౌడ్ (బిఆర్ఎస్)
18వ వార్డు జక్కుల మల్లయ్య (కాంగ్రెస్)
19వ వార్డు వల్లపుదాసు కృష్ణగౌడ్ (స్వతంత్ర)
20వ వార్డు దొంతగాని శ్రీనివాస్ (కాంగ్రెస్)
21వ వార్డు తన్నీరు మల్లిఖార్జున్ (కాంగ్రెస్)
22వ వార్డు అమరబోయిన ఉషా సతీష్ (కాంగ్రెస్)
23వ వార్డు అట్లూరి మంజుల హరిబాబు (కాంగ్రెస్)
24వ వార్డు యడ్ల విజయ్ (కాంగ్రెస్)
25వ వార్డు కోతి సంపత్‌రెడ్డి (కాంగ్రెస్)
26వ వార్డు బెల్లంకొండ లలిత శ్రీనివాసగౌడ్ (కాంగ్రెస్)
27వ వార్డు తండు ప్రసాద్ (కాంగ్రెస్)
28వ వార్డు నందిగామ శ్రీనివాస్(కాంగ్రెస్)లు గెలిచారు.

# నల్లగొండ మేయర్ పీఠం కాంగ్రెస్‌కే..

(మొదటిపేజీ తరువాయి)

స్థానాలు దక్కించుకున్నారు. తొలి కార్పొరేషన్ పగ్గాలు కాంగ్రెస్ చేతికి వెళ్లడం ఖాయమైంది.

వార్డు వారీగా గెలిచిన సభ్యులు 1వ అలకుంట్ల నాగరాజు (కాంగ్రెస్), 2వ పెరిక యాదయ్య (బిఆర్ఎస్),3వ మల్లీశ్వరి పెర్ల (బిఆర్ఎస్), 4వ రత్నగిరి తారకమ్మ (బిఆర్ఎస్),5వ పున్న గణేశ్వరి (కాంగ్రెస్), 6వ కుందూరు దీపిక (బిఆర్ఎస్),7వ భావాని మరగోని (బిఆర్ఎస్), 8వజ్జా సంతోషిని (కాంగ్రెస్),9వబానావత్ దీప్లా (బిఆర్ఎస్), 10వ పిల్లి కృష్ణంరాజు (ఏఐఎఫ్‌బి)11వ పలకూరి సుమలత (ఏఐఎఫ్‌బి),12వమామిడి కాంతి కుమార్ (కాంగ్రెస్), 13వ జనగం గుమ్ముల (కాంగ్రెస్),14వ బొజ్జ శంకరయ్య (కాంగ్రెస్) 15వ దొడ్డి రమేష్ (బిఆర్ఎస్),16వపెరిక స్వాతి (కాంగ్రెస్), 17వ మండాది లిఖిత (బిఆర్ఎస్),18వ అలకుంట్ల ఝాన్సీ రాణి (ఏఐఎఫ్‌బి), 19వ గోగుల గణేష్ (కాంగ్రెస్),20వ అల్లి సుభాష్ చంద్రబోస్(కాంగ్రెస్), 21వ ఇబ్రహీం మొహమ్మద్ (కాంగ్రెస్) 22వఅమీనా ఫర్హీన్ (కాంగ్రెస్), 23వమొహమ్మద్ మహబూబ్ అలీ (కాంగ్రెస్), 24వ స్వాతి గోపగాని (బిఆర్ఎస్),25వ వంగూరి నవ్యశ్రీ (బిజెపి), 26వఘౌసియా బేగం (స్వతంత్రులు),27వ సత్తు రేవతి (బిజెపి), 28వ గుండెబోయిన పుష్పలత (కాంగ్రెస్),29వ మొహమ్మద్ ఖాజా షమియుద్దీన్ (ఎంఐఎం),30వ మరగోనినవీన్ కుమార్ (కాంగ్రెస్)31వ,కౌసర్ (కాంగ్రెస్)32వ చైతన్య బుర్రి (కాంగ్రెస్),33వ అండాలు రెగట్టే (కాంగ్రెస్),34వ యెడుల్ల శ్రీధర్ రెడ్డి (కాంగ్రెస్),35వ ఈటికాల మంగమ్మ (కాంగ్రెస్),36వ గంతల అనంత రెడ్డి (స్వతంత్రులు),37వ అఖిల్ రామగిరి (బిజెపి)38వ బోయినపల్లి వేదశ్రీ(కాంగ్రెస్),39వ దాసరి సాయి కుమార్ (బిజెపి),40వబొడ్డుపల్లి లక్ష్మి (కాంగ్రెస్) 41వకేసాని వేణుగోపాల్ రెడ్డి (కాంగ్రెస్),42వ అల్లి నాగలక్ష్మి (ఏఐఎఫ్‌బి),43వ ఎం.డి ఖలీల్ (కాంగ్రెస్),44వ మహమ్మద్ ఇర్ఫాన్ అహ్మద్ (కాంగ్రెస్), 45వఅష్రఫ్ అలీ మహమ్మద్ (కాంగ్రెస్),46వమహమ్మద్ రఫీయుద్దీన్ (ఎంఐఎం),47వ అబ్బగోని కవిత (కాంగ్రెస్),48వకవితా రాణి యామా (కాంగ్రెస్)విజయాలు నమోదు చేసుకున్నారు.

# నందికొండలో హస్తం సునామీ

**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. వెల్లడైన ఫలితాల ప్రకారం మొత్తం 12 వార్డుల్లో ఏకంగా 11 వార్డులను కైవసం చేసుకొని మున్సిపాలిటీని పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ఓటర్లు స్పష్టమైన తీర్పునిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టారు.

**ఏకపక్షంగా సాగిన హస్తం హవా**

మున్సిపాలిటీలోని 1,2,3,4,5,6,7,9,10,11,12వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. మహిళా రిజర్వ్ వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గట్టి పోటీని ఎదుర్కొని విజేతలుగా నిలవడం విశేషం. 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఈర్ల రామకృష్ణ తన సమీప ప్రత్యర్థిపై 399 ఓట్ల భారీ మెజారిటీ సాధించి రికార్డు సృష్టించారు. ఇది ఈ ఎన్నికల్లోనే అత్యధిక మెజారిటీగా నిలిచింది. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నటువా నరేందర్ బిఆర్ఎస్ అభ్యర్థి మొహమ్మద్ ఘనీ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. చివరికి కేవలం 71 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. అదేవిధంగా 8వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి నకిరికంటి రమణ 426 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. దీంతో ఆ పార్టీ ఖాతా తెరిచింది.

**నోటాకు ప్రాధాన్యం – చెల్లని ఓట్లు**

ఈ ఎన్నికల్లో దాదాపు ప్రతి వార్డులోనూ నోటాకు ఓట్లు పడటం గమనార్హం. అత్యధికంగా 9వ వార్డులో 24 మంది ఓటర్లు నోటాకు ఓటు వేశారు.

**మొత్తం నోటా ఓట్లు:** 44చెల్లని ఓట్లు మొత్తం: 74,7వ వార్డులో అత్యధికంగా 57 ఓట్లు చెల్లనివిగా ప్రకటించబడ్డాయి.బ్యాలెట్ పేపర్లపై గుర్తులు స్పష్టంగా లేకపోవడం తదితర కారణాలతో ఈ ఓట్లు చెల్లకుండా పోయాయి.ఎన్నికల సంఘం అధికారులు ఫలితాలను అధికారికంగా ధృవీకరించి విజేతలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. మొత్తం మీద నందికొండలో ‹హస్తం› హవా స్పష్టంగా కనిపించగా, మున్సిపాలిటీపై కాంగ్రెస్ పూర్తి పట్టు సాధించింది.

# నల్లగొండ అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే నల్లగొండ

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** నల్లగొండ తొలి కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో సత్తా చాటాం అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించిన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండకు చేరుకుని గెలుపొందిన పార్టీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరంపర కొనసాగుతుందని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆదరించిన రాష్ట్ర ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ ఓటమి ఒప్పుకొని ఆత్మ విమర్శ చేసుకోవాలనీ రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కార ఎజెండాగా మా పాలన కొనసాగుతుందన్నారు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కార్పొరేటర్లు ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, మారగోని నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## చదరంగంలో రాణించి మంచి క్రీడాకారిణిగా ఎదగాలి



**ప్రజాపక్షం/మునగాల:** చిన్నతనం నుండే క్రీడలపై శ్రద్ధ పెడితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, ఈ అవకాశాన్ని చిన్నారులు ఉపయోగించుకుని దేశంలో గొప్ప క్రీడాకారులుగా రాణించాలని సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ అన్నారు. సిఎం కప్ చెస్ విభాగంలో నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మునగాలలోని ట్రినిటి స్కూల్‌లో చదువుతున్న బంగారపు వేదశ్రీని తాడ్వాయి సర్పంచ్ రాంబాయమ్మ శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అభినందించి షీల్డ్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్ర స్థా యిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బుచ్చిపాపయ్య, ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పారావు, ట్రినిటి స్కూల్ ప్రిన్సిపాల్ జాకబ్‌రాజు, కరస్పాండెంట్ వనజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ కార్యదర్శిని నియమించాలి

**ప్రజాపక్షం/మోతె :** మండల కేంద్రంలో మోతె గ్రామానికి పర్మినెంట్ గ్రామ కార్యదర్శిని నియమించాలని గ్రామ పంచాయితీ పాలకవర్గం ఎంపిడిఒ ఆంజనేయులుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ దోసపాటి అనురాధ, ఉపసర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డిలు మాట్లాడారు. మండల కేంద్రంలో నిరంతరం ప్రజలకు గ్రామ కార్యదర్శి అందుబాటులో ఉండాలని ఇంచార్జి కార్యదర్శితో ఇబ్బందులు పడుతున్నామని పూర్తిస్థాయిలో విధులు నిర్వహించే గ్రామ కార్యదర్శిని నియమించి గ్రామ పరిపాలనకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరబాబు, తరుణ్, నవీన్, రమేష్, యశోద, భద్రమ్మ పాల్గొన్నారు

## నిక్షయ శివిర్ క్యాంపు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని కాసర్లపహాడ్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లి వారిచే ప్రత్యేక టిబి ఎక్స్‌రే నిక్షయ శివిర్ క్యాంపును డాక్టర్ బి నగేష్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాలు, టిబి వ్యాధి సంక్రమించు విధానం, నివారణ చర్యలను టిబి వచ్చిన వారికి చికిత్స విధానము తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. తెమడ పరీక్షలో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల లలిత రామ్మూర్తి, ఉపసర్పంచ్ భూషిపాక శ్రీనివాస్, టిబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ప్రసాద్, మాధవరెడ్డి, గౌతమి పాల్గొన్నారు

## ఈ ఎన్నికే ముగింపు కాదు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈయనకి ముగింపు కాదని ప్రతి దానికి ఒక కొత్త ప్రారంభం తప్పని సరిగా ఉంటుందని సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తెలిపారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డు నుండి సిపిఐ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గుండు తిరపతమ్మ వెంకటేశ్వర్లు స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. ఆ ఓటమితో కుంగిపోను అని ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సారి గెలవలేకపోయానని, వార్డు ప్రజల తీర్పును గౌరవిస్తానని తెలిపారు. తనను నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి తనను గెలిపించాలని కష్టించిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ప్రత్యేక ధాన్యవాదాలు తెలిపారు. పదవి అనేది ప్రధానం కాదని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# శభాష్ సర్వోత్తమ్...!

### అధిష్టానం పెట్టిన పరీక్షలో మరోమారు నెగ్గాడు...!!
### తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాణింపు...!!!



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాజకీయాల్లో రాణిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నాడు. సూర్యాపేట నియోజక వర్గ పార్టీ ఇంచార్జిగా కొనసాగిన తన తండ్రి దామోదర్ రెడ్డి మరణానంతరం ఆ పదవీని తనకు ఇవ్వాలని అధిష్టానం వద్ద పట్టుబడుతున్నారు. నియోజక వర్గంలోని పార్టీశ్రేణులు మద్దతు కూడా ఆనయకే ఉంది. కానీ పార్టీ అధిష్టానం ఆ పదవిని ఇవ్వకుండా పరీక్షలు పెడుతూ వస్తుంది. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పెట్టిన నెగ్గిన ఆయన మరోమారు మున్సిపల్ ఎన్నికల్లో పెట్టిన పరీక్షలో కూడా పాస్ అయ్యారు. తన తండ్రి మాజీ మంత్రి, దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాణిస్తున్నాడు. ప్రతిపక్ష పార్టీ నేతల ఎత్తులను చిత్తుచేస్తూ అపర చాణుక్యునిగా ఔరా అనిపించుకుంటున్నాడు.

కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత సూర్యాపేట నియోజక వర్గ పార్టీ ఇంచార్జీగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని నియామకం చేసింది. ఆయన అకాల మరణంతో పార్టీకి పెద్ద దిక్కులేకుండా పోయింది. ఆ బాధ్యతను ఆయన తనయుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి భుజాన వేసుకొని మోస్తున్నారు. తన తండ్రి నిర్వర్తించిన ఇంచార్జి బాధ్యతలను తనకు ఇవ్వాలని పార్టీ అధిష్టానం ముందు పట్టుబడుతున్నాడు. నియోజక వర్గంలోని పార్టీశ్రేణుల మద్దతు కూడా ఆయనకే ఉంది. కానీ పార్టీ అధిష్టానం ఆయనకు బాధ్యతలు అప్పగించేందుకు కాస్త వెనకా ముందు ఆడుతూ సాగదీస్తుంది. నియోజక వర్గంలో పార్టీలో రెండు గ్రూపులు ఉండగా గ్రామ పంచాయితీ, మున్సిపల్ ఎన్నికలు వరుసగా రావడంతో ఆయనకు పార్టీ అధిష్టానం పరీక్షలు పెడుతూ వస్తుంది. దీంట్లో రాణిస్తేనే పదవి ఇస్తామనే సంకేతాలు ఇచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతూ వస్తుంది. 2025 డిసెంబర్ నెలలో మొదట గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగాయి. పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కాళ్ళుకు బలపం కట్టుకొని నియోజక వర్గంలో ప్రచారాన్ని పెద్దఎత్తున చేశారు. అందరిని కలుపుకొని ముందుకు సాగిన ఆయన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పై చెయ్యి సాధించేలా ఎంతో కృషి చేశారు. నియోజక వర్గంలో మొత్తం 116 గ్రామ పంచాయితీలు ఉండగా ఇందులో 74 స్థానాల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. దీనితో అధిష్టానం పెట్టిన మొదటి పరీక్షలో ఆయన నెగ్గినట్లు అయ్యింది. ఈనెల 11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మరో పరీక్షను ఎదుర్కొన్నారు. సూర్యాపేట మేజర్ మున్సిపాలిటిపై పదేండ్ల కాలం తరువాత కాంగ్రెస్ జెండా ఎగిరేలా చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు నుండి అధిష్టానం పెద్దల సూచనల సలహాలతో పోటీచేసే అభ్యర్థుల ఎంపిక నుండి గెలుపు వరకు అంతా తానై చూసుకున్నారు. నియోజక వర్గంలో మొదటి నుండి ఉన్న వర్గపోరును లేకుండా రాజకీయ విజ్ఞతను ప్రదర్శించి వాటిని పక్కకు పెట్టి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి ఎన్నికల్లో అభ్యర్థుల కోసం ఆయన పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. దీంతో సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులు ఉండగా 31 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. సర్వోత్తమ్‌డి రాజకీయ చతురతకు ఇది నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాణిస్తున్న ఆయనను అందరూ శభాష్ సర్వోత్తమ్ అంటున్నారు. ఈ వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయపరంపర కొనసాగడంతో ఆయన తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగేందుకు బాటలు పడ్డాయి. మరో నెల రోజుల్లో జరిగే జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయనడంలో కూడా ఎలాంటి అతిశయోక్తిలేదని స్పష్టమవుతుంది.

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా రెపరెప

### 27 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం
### ముచ్చటగా మూడోసారి గెలిచిన 15వ వార్డు కౌన్సిలర్ షఫి

**ప్రజాపక్షం/కోదాడ :** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ జెండా రెపరెప లాడింది. అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన జోరునే తిరిగి కోదాడ పట్టణ ఓటర్లు కాంగ్రెస్‌కు చూపించారు. కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపును ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సవాల్‌గా తీసుకున్నారు. వార్డు వార్డు తిరిగి

**అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..**

అమ్మగా చెబుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్‌లను గెలిపించండి అన్న మాటలని బిడ్డలు ఉన్నారు. దాదాపు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మెజార్టీ ఇచ్చా రు. ఇటీవల కాంగ్రెస్‌ను ఢీకొట్టే ఎత్తుగడలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలపై గులాబీ నేత మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన ప్రచారాలు రవ్వంత కూడా ప్రభావం చూపలేదు. కేవ లం మూడు అంటే మూడుచోట్ల మాత్రమే విజయం సాధించారు. ఈ ఫలితాలలో మున్సిపాలిటిలో కాంగ్రెస్ అధిక్యం స్పష్టమైంది.

# రాజకీయాల్లో మొదలైన సాయిచంద్ర ప్రస్థానం



**ప్రజాపక్షం/దేవరకొండ :** దివంగత కార్మిక నేత హనుమంతు చంద్రన్న మనువడు, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు హనుమంతు వెంకటేష్‌గౌడ్ కుమారుడు హనుమంతు సాయిచంద్రగౌడ్ దేవరకొండ మున్సిపాలిటి ఎన్నికల్లో పట్టణంలోని 8వ వార్డు లో కౌన్సిలర్‌గా పోటీ చేసి ప్రత్యర్థిపై 700 ఓట్ల మెజార్టీతో కౌన్సిలర్‌గా గెలుపొంది తన రాజకీయ ప్రస్థానాన్ని తండ్రి, తాత రాజకీయ వారసునిగా ప్రత్యక్ష రాజకీయాల్లో తన ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. అడ్వకేట్‌గా పనిచేస్తున్న సాయిచంద్రగౌడ్ 25 ఏళ్ల వయస్సులోనే రాజకీయాల్లో అడుగుపెట్టి దేవరకొండలో అత్యంత భారీ మెజార్టీతో విజయాన్ని సాధించడం పట్ల దేవరకొండ పట్టణ ప్రజలు చంద్రన్న అభిమానులు, 8వ వార్డు ప్రజలు సాయిచంద్ర గౌడ్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. తన తాత, తండ్రి వారసత్వాన్ని నిలబెడుతూ నిత్యం ప్రజాసేవలలో నిమగ్నమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ ప్రజల కష్టాల్లో భాగస్వామ్యమై ప్రజా సమస్యల పరిష్కార వారధిగా పనిచేయనున్నట్లు సాయిచంద్ర గౌడ్ తెలిపారు.

## గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బహుకరణ

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** నిరుపేద కుటుంబాల వారు చనిపోతే ఫ్రిజర్ తీసుకరావలంటే డబ్బులు ఎక్కువగా వసూలు చేస్తున్నారని దీంతో స్పందించి గరిడేపల్లి గ్రామానికి చెందిన ప్రధాని కృష్ణయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు ప్రధాని నాగయ్య, రామ్మూర్తి, సైదులు, వెంకటేశ్వర్లు స్పందించి గ్రామ పంచాయతీకి ఫ్రిజర్ బహుకరించినట్లు సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య తెలిపారు. శుక్రవారం దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, గుంటూరు రాము, మేకపోతుల అఖిల్, పెండెం ముత్యాలు, గట్టిగొప్పల కృష్ణారెడ్డి, సీతరాంరెడ్డి, సైదులు, పెండెం కాశయ్య పాల్గొన్నారు.

## దేవాలయానికి రథం బహుకరణ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని పొనుగోడు గ్రామంలోని సత్యబామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయానికిదాతలు లక్ష రూపాయల విలువ గల రథాన్ని శుక్రవారం అందించారు. గ్రామానికి చెందిన ఏడిపాల రాములమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త లింగారెడ్డి, కుమారుడు సత్యనారాయణరెడ్డి నాగమణి, మనువడు పవన్‌కుమార్ రెడ్డిలు అందజేశారు. ప్రతి ఏడాది గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహిస్తారు. స్వామి వారిని ఊరేగించేందుకు ఈ రథాన్ని ఉపయోగించుంటారని తెలిపారు. రథాన్ని బహుకరించడం పట్ల గ్రామస్తులు, భక్తులు దాతలను అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

## కోదాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశం

**ప్రజాపక్షం/కోదాడ :** కోదాడ మున్సిపాలటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. పట్టణంలోని 35 వార్డులకు నిర్వహించిన ఎన్నికలలో నామినేషన్ల విత్‌డ్రాలోనే మూడు వార్డులు ఏకగ్రీవం కాగ, శుక్రవారం వెలువడిన ఫలితాలలో 24 వార్డులు కాంగ్రెస్ విజయం సాధించగా, మూడు వార్డులలో బిఆర్‌ఎస్ విజయం సాధించింది. అనూన్యంగా ఎన్నడు లేని విధంగా పట్టణంలో 5గురు ఇండిపెండెట్లు అభ్యర్థులు విజయం సాధించారు. పట్టణంలో ప్రతివార్డులో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు సంబురాలు జరుపుకున్నారు.

## పూలే విగ్రహ శంకుస్థాపన



**ప్రజాపక్షం/మోతె :** మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహ శంకుస్థాపనను పల్లెల పరివర్తన సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దోసపాటి అనురాధ, ఉపసర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డిలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే చరిత్రకారుడని పూలే చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని తెలిపారు. ఆయన చేసిన సేవలు కొనియాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పూలే జీవితం బావితరాలకు స్పూర్తిదాయకంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ పల్లెల, వార్డు సభ్యులు వీరబాబు, తరుణ్, నవీన్, రమేష్, యశోద, భద్రమ్మ పాల్గొన్నారు.

## సమభావన సంఘ భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మహిళ సంఘాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎంతో కష్టపడుతున్నదని సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో నూతన సమభావన సంఘం భవనానికి సర్పంచ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, మహిళ సంఘాలు పాల్గొన్నారు.

## జాతి చరిత్రను కాపాడాలి

**ప్రజాపక్షం/మోతె :** ఈనెల 15న బంజారా ఆత్మగౌరవ ప్రతీక సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రతి గ్రామంలో ప్రతి తండాల్లో ఘనంగా నిర్వహించాలని గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు లక్ష్మణ్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సేవాలాల్ మహారాజ్ సందేశం ప్రతి గిరిజన బిడ్డలు ఆచరించాలని జాతి ఆచారాలు బంజారా కుటుంబాలకు గౌరవించుకోవాలని ప్రతి ఇంటి ముందు బోగ్ బండారుతో ఆచరించాలని కోరారు.

# చందుపట్లలో రూ.15 లక్షల పనులకు శ్రీకారం



ప్రజా పక్షం/నకిరేకల్ : స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో చందుపట్ల గ్రామంలో అభివృద్ధి సాధ్యమవు తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి తెలిపారు. మండలంలోని చందుపట్ల గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే వీరేశం కృషి, సహకారంతో గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి వేగం గా జరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడిఉందనిపేర్కొన్నారు. చందుపట్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమ న్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ దిగోజు లత వెంకటా చారి, ఉపసర్పంచ్ ఓర్సు మంజుల శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్కి రెడ్డి రంగారెడ్డి, నాయకులు లింగాల వెంకన్న, యాస కరుణాకర్ రెడ్డి, కొప్పు సత్తయ్య, బెజవాడ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రవీణ్, పుట్ట రఘు, వి.రమేష్, జిల్లా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలి



ప్రజాపక్షం/మిర్యాలగూడ: విద్యార్థినిలు యుక్త వయ స్సులో వచ్చే ఆకర్షణలకు లోను కాకుండా తల్లిదండ్రు లను గౌరవిస్తూ చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో మంచి లక్ష్యాలను సాధించాలని నల్లగొండ జిల్లా ఎంప్లా య్‌మెంట్ ఆఫీసర్ ఎన్.పద్మ అన్నారు. శుక్రవారం పట్ట ణంలోని ఆదిత్య పాఠశాలలో స్త్రీ, శిశు సంక్షేమ అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలకు ఏమైనా వ్యక్తిత సమస్య వస్తే తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని తెలియపర చాలని అన్నారు. మొబైల్‌ను చదువుకు మాత్రమే వినియో గించుకోవాలని భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. పదవ తరగతి పూర్తయిన తరువాత తప్పకుండా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, దాని వల్ల విద్యార్థు లకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా అందుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేం దర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: మహిళల సంక్షేమానికి ప్రభు త్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని జెబి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూలుక్ బ్యూటీపార్లర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం యుగేందర్‌రెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు పావలా వడ్డీ రుణాలు, వడ్డీ లేని రుణాలను ఇస్తూ మహిళలకు రాష్ట్రంలో సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణకు యజమానులుగా చేసి వారు ఆర్థి కంగా అభివృద్ధి చెందేవిధంగా కృషి చేస్తుందని అన్నారు. మహిళలు స్వయం సహాయ సంఘాలు ఇచ్చేటటువంటి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో బ్యూటీ పార్లర్ నిర్వాహకులు ఎండి. పర్వీన్ లతీఫ్ దంపతులు, వలి, మున్నా, బాబా, పాషా, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంక టయ్య, కేసాని లింగారెడ్డి, వార్డు సభ్యులు గంట మల్లేష్, బూడిద మల్లేష్, ఊరే నరేష్, విప్పలపల్లి జితేందర్, కూర భానుచందర్, సంగేపు మురళి తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారుల సమాఖ్య 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/చందంపేట: నల్గొండ జిల్లా చందంపేట మండల పరిధిలో శుక్రవారం తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మొగిళ్ల వెంగలయ్య రజక వృత్తి దారులను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలో రజకుల ఐక్యత కోసం అందరు కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి రెవిల్లి నర్సింహా, సహాయ కార్య దర్శి బొడ్డు యాదయ్య, సినియర్ సభ్యులు చారకొండ పర్వ తాలు, ఐక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



# వార్డు మెంబర్లకు శిక్షణ

ప్రజాపక్షం/నకిరేకల్ (కట్టంగూర్) : కట్టంగూర్ మండలంలో నూతనంగా ఎ న్నికైన వార్డు సభ్యులకు పంచాయితీ రాజ్ అంశాలపై శిక్షణ కార్యక్రమాలు ఈనెల 16 నుంచి 27 వరకు రెండు విడతలుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కట్టంగూరు మండల పరి షత్ అధికారి పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు శుక్రవారంఒకప్రకటనలోతెలిపారు.

# రుద్రవీర్‌ను ఆశీర్వదించిన చైర్మన్



ప్రజాపక్షం/నకిరేకల్ : మున్సిపాలిటీ పరి ధిలోని వీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో సామ వెం కట్ రెడ్డిరమాదేవి దంపతుల మనుమడు రుద్రవీర్‌రెడ్డి తొలి జన్మదిన వేడుకలు ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ హాజరై బాబును ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వే డుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, శంభు లింగారెడ్డి, ముద్దం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జగదీష్



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: పట్టణ మొబై ల్స్, ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అధ్యక్షు డిగా శుక్రవారం నూతనంగా జగదీష్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కూన భాను, గౌరవ అధ్యక్షులుగా సము ద్రాల మధు, కోశాధికారిగా విప్పలపల్లి న రేష్, తదితరులను సభ్యులుగా ఎన్నుకోవ డం జరిగింది. జగదీష్ మాట్లాడుతూ మం డల ప్రజలందరికి నాణ్యమైన వస్తు సేవ లను అందిస్తానని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో అన్వర్, రఘు, మురళి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజేష్ మృతితో కేశ్యతండాలో ఉద్రిక్తత

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: మండల పరిధిలోని కేశ్యతండాకు చెం దిన రమావత్ రాజేష్, రమావత్ తిరుపతి వేధింపులతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో శుక్రవారం కేశ్యతండాలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రమావత్ తిరుపతి వేధింపులతోనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని తనకు న్యాయం జరిగేంత వరకు మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించమని, మృత దేహాన్ని తిరుపతి ఇంటి ముందు ఉంచి ఆయన భార్య రమావత్ అనిత, బంధువులు ధర్నా నిర్వహించారు. రమావత్ అనిత ప్రస్తుతం 5 నెలల గర్భవతి కావడంతో తనకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నది. సాయంత్రం వరకు తండాలో తిరుపతి ఇంటి వద్ద పోలీసులు మృతుని బంధువులతో మాట్లాడి శాంతింపజేసే ప్రయత్నం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నవీన్‌కు మార్ ఆధ్వర్యంలో మండల ఎస్ఐ అజ్మీరా రమేష్, చింతపల్లి ఎస్ఐ రామమూర్తి పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# బ్యాలెట్ పేపర్‌తోపాటు 49 చిట్టీలు



ప్రజాపక్షం/మిర్యాలగూడ : మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో 48వార్డుల బాక్స్‌లో బ్యాలెట్ పేపర్‌తోపాటు 49 చిట్టీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లభ్యమైన చిట్టీల్లో ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా మేము రిటైర్మెంట్ అయి 15నెలలు గడిచిం ది.. మాకు రావాల్సిన మీరు చెల్లించాల్సిన డబ్బులు ఏ ఒక్క పైసా కూడా రాలేదు... ఇవ్వలేదు.. అనేక ఇబ్బందులు పడుతూ అనా రోగ్యం పాలవుతూ ఆసుపత్రిల్లో మెరుగైన వైద్యం చేయించుకోలేక పోవడంతో 62 మంది చనిపోయారు. అందుకే బాధతో మేము చని పోకముందే మా డబ్బులు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుం టున్నామని రాసారు. మరి కొంతమంది మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన తమకు నష్ట పరిహారం చెల్లించా లని డిమాండ్ చేస్తూ పలు చిట్టీలు బాక్స్‌లో వేసినట్లు గుర్తించారు.

# మోడల్ పాఠశాలలో ఫేర్వెల్ డే

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ పాఠశాల అండ్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఫెయిర్ వెల్ డే ను నిర్వ హించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాము మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితా లను సాధించాలని, పరీక్షల దగ్గర పడుతున్న సమయంలో విద్యా ర్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకొని పాఠశాలకు, ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గెలుపొందిన బిసి అభ్యర్థులకు అభినందనలు



ప్రజాపక్షం/మిర్యాలగూడ: జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందిన బిసిలందరికి అభినం దనలు తెలుపుతున్నట్లు బిసి జేఏసీ రాష్ట్ర కన్వీ నర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా బిసిలంతా ఏకమయ్యారని, ఈ దఫా జనరల్ సీట్లలో బిసిలు పెద్ద ఎత్తున విజయం సాధించారని బిసి వాదం బలపడిందనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా బిసి ఓట్లు బిసిలకే వేసుకోని బిసిల సత్తా చాటాలన్నారు. ముఖ్యంగా బిసి యువత చైతన్యమై బిసిల ఓట్లు బిసిలకే అనే నినా దాన్ని ప్రతి ఇంటికి తీసుకోని పోవాలన్నారు. ఇదే స్ఫూర్తితో త్వరలో జరిగే ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల్లో కూడా బిసిల సత్తా చాటాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు.

# భక్తుల సౌకర్యార్థం వాటర్ ప్యాకెట్ల ఏర్పాటు



ప్రజాపక్షం/చందంపేట: నల్గొండ జిల్లా చందంపేట మండ లం ఈనెల 15న జరగనున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఏలేశ్వరం శివాలయానికి వచ్చే భక్తులకు త్రాగు నీటి సమస్య ఉందని ఆలయ అధికా రులు జాలే నర్సింహారెడ్డి, జాలే తిరుపతిరెడ్డి సోదరుల దృష్టి కి తీసుకువెళ్లడంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్స రం కూడా సుమారు 30వేల టాటా వాటర్ ప్యాకెట్లను స్టీమ ర్ ద్వారా ఏలేశ్వరం శివాలయానికి అందజేయడం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన చైర్మన్ రాములు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి శివరాత్రికి ఏలేశ్వరం శివా లయానికి వచ్చే భక్తులకు త్రాగునీటి సమస్య లేకుండా జాలే నర్సింహారెడ్డి, జాలే తిరుపతిరెడ్డిలు చర్యలు తీసుకుంటున్నం దుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిమడుగు కృష్ణ, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల ఆనందోత్సాహాలు

కాంగ్రెస్ మెజార్టీ విజయం

చైర్మన్ పదవి కైవసం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు అధికారికంగా వెలువడ్డాయి. ఉత్కంఠ భరితంగా సాగిన కౌంటింగ్ అనంతరం పలువురు అభ్యర్థులు విజయం సాధించి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు మిత్ర పక్షాలు కాంగ్రెస్(13), బీజేపీ(03), బిఆర్ఎస్(03), సీపీఎం(01) అభ్యర్థులు వార్డుల వారిగా గెలుపొందారు. కొన్ని వార్డులలో తక్కువ మెజార్టీతో విజయం సాధించగా మరికొన్నిచోట్ల స్పష్టమైన ఆధిక్యం నమోదయింది. గెలుపొంది దిన అభ్యర్థులను పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలతో సత్కరించి మిఠాయిలు పంచుకున్నారు. ప్రజల ఆశలు నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటామని విజేతలు హామీ ఇచ్చారు. ఈ ఫలితాలతో చౌటుప్పల్ మున్సిపల్ పాలనలో కొత్త సమీకరణలు ఏర్పడనున్నాయి. మున్సిపల్ చైర్మన్ ఎంపికపై కూడా రాజకీయ చర్చలు ప్రారంభమయ్యాయి. మెజార్టీ అభ్యర్థులు గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పదవి కైవసం చేసుకొనున్నారు.

# ఆఖండ దీపారాధన



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో మహాశివరాత్రి 23వ బ్రహ్మోత్సవాల సందర్భంగా అఖండ దీపారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్యన ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం అఖండ దీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాల్గొని అఖండ దీపారాధన ద్వారా లోక క్షేమం శాంతి సుభిక్షాలు కలగాలని కోరారు. ఈ దీపం బ్రహ్మోత్సవాలంతా నిరంతరం వెలిగేలా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై దీపారాధనలో పాల్గొని స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షుడు పాలకూర సతీష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఏడవ ప్రజలకు రుణపడి ఉంటాం

బీజని బాలమణి భాస్కర్

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు 7వ వార్డు సభ్యులుగా గెలుపొందిన బీజని బాలమణి భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. 7వ వార్డు ప్రజలకు రుణ పడి ఉంటానన్నారు. ఆలేరు మున్సిపల్ పీఠం గెలవడం గొప్ప విషయమన్నారు. ముప్పై ఏళ్ళ తర్వాత కాంగ్రెస్‌కు పట్టం కట్టిన ఆలేరు ప్రజల నమ్మకాన్ని నిలబెడుతామని, ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపి నిధులతో ఆలేరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.

# యాదగిరిగుట్టలో 'కారు' బోల్తా..

సునీతమ్మ ధీమా నీటిమూటలే!

ఆలేరు గడ్డపై ఎగరని గులాబీ జెండా..

మున్సిపాలిటీలో కాంగ్రెస్ హవా



**ప్రజాపక్షం/యాదాద్రి :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హోరెత్తించిన అరుపులు.. ప్రత్యర్థులపై కురిపించిన హెచ్చరికలు.. 'పీఠం మాదే' అంటూ గొంగిడి దంపతులు ప్రదర్శించిన ధీమా.. అన్నీఎన్నికల ఫలితాల ముందు ఆవిరైపోయాయి. లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు ఎన్ని ప్రగల్భాలు పలికినప్పటికీ, ఫలితాలు వెలువడేసరికి 'కారు' చక్రాలు కదలక తుప్పు పట్టాయి. 12 వార్డులకు గాను కేవలం ఒక్క వార్డుకే పరిమితమైన బిఆర్ఎస్, ఆ నియోజకవర్గంలో తన పట్టును పూర్తిగా కోల్పోయినట్లు స్పష్టమవుతోంది.

**హెచ్చరికలు పని చేయలేదు.. పొలిటిక్స్ పారలేదు!**

నిన్నటి వరకు గొంగిడి సునీత గొంతులో వినిపించిన ఉగ్రరూపం, నేడు ఫలితాల తర్వాత మౌనంగా మారిపోయింది. 'మా అభ్యర్థి జోలికొస్తే యాదగిరిగుట్టను అగ్నిగుండం చేస్తాం' అంటూ ఆమె ఇచ్చిన 'మాస్' వార్నింగ్‌ను ఓటర్లు ఖాతరు చేయలేదు. 9 వార్డుల్లో జెండా పాతతామని, మ్యాజిక్ ఫిగర్ దాటుతామని ఆమె ధీమా వ్యక్తం చేసినా.. క్షేత్రస్థాయిలో ఓటర్ల నాడిని పట్టుకోవడంలో విఫలమయ్యారు. కేసీఆర్ నామస్మరణ కానీ, గొంగిడి మార్క్ రాజకీయం కానీ ఈసారి ఓటర్లను కరిగించలేకపోయాయి.

**హస్తగతమైన పుణ్యక్షేత్రం**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. మొత్తం 12 వార్డులకు గాను: కాంగ్రెస్ + సిపిఐ కూటమి: 09 స్థానాలు (ఒకటి ఏకగ్రీవంతో కలిపి), బిజెపి: 02 స్థానాలు

**బిఆర్ఎస్:** 01 స్థానం గెలుచుకున్నాయి. కేవలం గుట్టలోనే కాకుండా, ఆలేరు మున్సిపాలిటీలోనూ గులాబీ పార్టీకి పరాభవం తప్పలేదు. అక్కడ 12 వార్డులకు గాను బిఆర్ఎస్ కేవలం మూడు స్థానాలకే పరిమితమవడంతో ఆలేరు గడ్డపై కారు తిరోగమనం స్పష్టమైంది.

**వైఫల్యానికి కారణాలేమిటి?**

స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అక్రమాలకు పాల్పడుతున్నారంటూ గొంగిడి దంపతులు చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మలేదు. గత ప్రభుత్వ అభివృద్ధి కంటే, ప్రస్తుత పాలనపైనే ప్రజలు మొగ్గు చూపారు. బెదిరింపు ధోరణి, క్షేత్రస్థాయిలో పెరిగిన అసంతృప్తి బీఆర్ఎస్ పతనానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు భావిస్తున్నారు. 'కేసీఆర్ ఉంటేనే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు' అని సునీతమ్మ చెప్పిన మాటలు.. నేటి ఫలితాల ముందు హాస్యాస్పదంగా మారాయి. ఓటర్ల తీర్పుతో యాదగిరిగుట్టలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ప్రగల్భాలు, హెచ్చరికల కంటే ప్రజా సమస్యలే శ్రీరామరక్ష అని ఓటర్లు ఈ తీర్పు ద్వారా స్పష్టం చేశారు. ఈ ఘోర పరాజయంపై గులాబీ అగ్రనాయకత్వం పునరాలోచన చేయాల్సిన సమయం ఆసన్నమైంది.



# ఘనంగా సరోజినీ నాయుడు జయంతి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** సంఘ సంస్కర్త, విద్యావేత్త, నైటింగేల్ సరోజిని నాయుడు జన్మదిన వేడుకలను మోటకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంచాల బవానిల ఆధ్వర్యంలో సరోజిని నాయుడు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఇంగ్లీష్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 6,7,9 తరగతుల విద్యార్థుల చేత ఇంగ్లీష్ భాషా ప్రాముఖ్యత గురించి స్కిట్లు వేయించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు కేతిరెడ్డి రఘురాం రెడ్డి, రాజ గోపాల్, సుధారాణి, రాజశేఖర్ రెడ్డి, విశ్వరూపం, శ్రవణ్ కుమార్, నాతి మల్లేశం, రమేష్, శ్రీలతలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి రథోత్సవం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా శుక్రవారం తెల్లవారుజామున వేలాదిమంది భక్తుల అర్ధనాథాలతో స్వామివారి అగ్ని గుండాలు రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి సామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సంధి బసవయ్య ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగళి రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఆలయ ధర్మకర్తలు గోరుకంటి సుజాత, మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఆల్వ వీరారెడ్డి, రామకృష్ణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి దగ్గర రాజకీయాలు తగవు



మొగిలిపాక సర్పంచ్ జడిగే బుచ్చయ్య

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో మహ శివరాత్రి సందర్భంగా గ్రామంలో ప్రజలందరం పార్టీలకు అతీతంగా శివపార్వతుల కళ్యాణం జరుపుకోవడానికి శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయ మాజీ చైర్మన్ మద్దసాని లక్ష్మారెడ్డిని స్థానిక సర్పంచ్ జడిగే బుచ్చయ్య అడగగా మీరెవరు చేయడానికి మేమే చేస్తామని దురుసుగా ప్రవర్తించాడని దేవుడి దగ్గర రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి కట్టుగా ఓట్లేసి నన్ను సర్పంచిగా గెలిపించారని గ్రామంలో అందరం కలిసికట్టుగా శివపార్వతుల కళ్యాణం జరుపుకుందామని దేవాలయ మాజీ చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డిని అడగగా వారు దేవుని దగ్గర రాజకీయాలు చేయడం సరికాదని ఎద్దేవ చేశారు. బీసీల ఎస్సీలు ఇప్పటివరకు ఎక్కడ ఉన్నారని మాజీ చైర్మన్ మాట్లాడడం ఏమిటని పట్టు వస్త్రాలు తలంబ్రాలు ఎవరైనా నా తర్వాతనే తేవాలని అనడం మంచిది కాదన్నారు. ఇలాంటి దౌర్జన్యాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య, ఉప సర్పంచ్ ఎస్.కె సైదులు, మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి, వార్డు మెంబర్లు మచ్చ సునీత స్వామి, మచ్చ నవీన్, నాయకులు జక్క శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని వెంకట్ రెడ్డి, భీమనబోయిన బిక్షపతి, ఎస్‌కె అజ్జు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీలో హస్తం హవా..

ముప్పై ఏళ్ళ తర్వాత ఆలేరులో

ఎగిరిన కాంగ్రెస్ జండా

ఫలించిన బీర్ల అయిలయ్య

చతుర్ముఖ వ్యూహం..

చైర్మన్‌గా బీజని బాలమణి భాస్కర్

ఎన్నిక లాంఛనమే



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డుల్లో ఏడింటిని కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. బీఆర్ఎస్ కు 3,బీజేపీ 2 వార్డుల్లో విజయం సాధించాయి.

**వార్డుల వారీగా అభ్యర్థులు ఫలితాలు :**

**1వ వార్డు:** కాంగ్రెస్ అభ్యర్థి చింతలపణి సునీత,పై బీఆర్ఎస్ అభ్యర్థి కోమల్ల మౌనిక హరీష్ 365 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

**2వ వార్డు:** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మోతే కనకమ్మ పై కాంగ్రెస్ అభ్యర్థి వానరాశి మరియమ్మ మార్క్, 477 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**3వ వార్డు:** కాంగ్రెస్ అభ్యర్థి సందుల సురేష్‌పై బిఆర్ఎస్ అభ్యర్థి యాట శివ 52 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

**4వ వార్డు:** కాంగ్రెస్ అభ్యర్థి గుత్తా శమంతా రెడ్డిపై బిఆర్ఎస్ అభ్యర్థి బీజని కళ్యాణి మధు 46 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**5వ వార్డు:** కాంగ్రెస్ అభ్యర్థి చింతకింది మురళిపై బీజేపీ అభ్యర్థి పోషికంటి సంపత్, 160 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

**6వ వార్డు:** బిఆర్ఎస్ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్‌పై కాంగ్రెస్ అభ్యర్థి అంగిడి ఆంజనేయులు, 449 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**7వ వార్డు:** బిఆర్ఎస్ అభ్యర్థి బింగి లతాపై కాంగ్రెస్ అభ్యర్థి బాలామణి భాస్కర్, 532 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

**8వ వార్డు:** బిఆర్ఎస్ అభ్యర్థి పాశికంటి శ్రీనివాస్‌పై బీజేపీ అభ్యర్థి బోట్ల సంపత్, కేవలం 3ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**9వ వార్డు:** బిఆర్ఎస్ అభ్యర్థి కందుల బాబుపై కాంగ్రెస్ అభ్యర్థి పస్తం ఆంజనేయులు, 474 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

**10వ వార్డు:** బిఆర్ఎస్ అభ్యర్థి పోరెడ్డి జయపై కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల సరిత శ్రీకాంత్, 171 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

**11వ వార్డు:** బిఆర్ఎస్ అభ్యర్థి పంతం కృష్ణపై కాంగ్రెస్ అభ్యర్థి జుకంటి సంపత్, 32 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

**12వ వార్డు:** బిఆర్ఎస్ అభ్యర్థి మోర్తాల సునీత పై కాంగ్రెస్ అభ్యర్థి జట్ల నీరజ సిద్ధులు, 412 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగురవేశారు.

ఈ ఫలితాలతో ఆలేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యతను సాధించి చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది.

# హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ విశ్వరూపం

12లో 11 స్థానాలు గెలిచి సత్తా చాటిన కాంగ్రెస్ అభ్యర్థులు..

సాగర్ నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం

**ప్రజా పక్షం/ హాలియా :** నాగార్జునసాగర్ నియోజక వర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని తమ సత్తాను చాటింది. నందికొండ మున్సిపాలిటీలో ఉన్న 12 వార్డులకు గాను 11 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా అందులో పదవ వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 11 వార్డుకు ఎన్నికలు జరిగాయి. వీటిలో పది స్థానాలు (4వ వార్డు, మినహా) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొంది కొన్ని స్థానాలలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాకుండా గెలుపొందడం గమనార్హం. ప్రధానంగా ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన చింతల చంద్రా రెడ్డి 651 ఓట్ల మెజార్టీతో గెలుపొంది సంచలనం సృష్టించారు. ఇక్కడ తీవ్ర పోటీ ఉంటుందని ఊహించిన నాయకులకు ఓటర్లు చంద్రా రెడ్డికి పట్టం కట్టారు. నందికొండ, హాలియా మున్సిపాలిటీలలో 24 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ 22 వార్డులు గెలుపొంది బిఆర్ఎస్ పార్టీని చావు దెబ్బ కొట్టింది. నందికొండ మున్సిపాలిటీలో 8వ వార్డు, హాలియా మున్సిపాలిటీలో నాల్గవ వార్డు మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొంది ఆ పార్టీకి జీవం పోశారు. వార్డుల వారిగా గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. ఒకటో వార్డు లో కాంగ్రెస్ నుంచి గౌని రాజా రమేష్ యాదవ్,బిఆర్ఎస్ నుంచి శ్రీనివాసచారీలు పోటీ పడగా కాంగ్రెస్ అభ్యర్థి రాజా రమేష్ 296 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రెండవ వార్డులో కాంగ్రెస్ నుంచి నకిరేకంటి అన్నపూర్ణ, బిఆర్ఎస్ నుంచి కారంపూడి కవితలు పోటీ పడగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నకిరేకంటి అన్నపూర్ణ 215 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మూడవ వార్డులో కాంగ్రెస్ నుంచి కుందూరు వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుంచి వడ్ర వెంకట్ రెడ్డిలు పోటీ పడగా కాంగ్రెస్ అభ్యర్థి పొందూరు వెంకటరెడ్డి 243 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నాల్గవ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మంద విజయలక్ష్మి పోటీ చేయగా బిఆర్ఎస్ అభ్యర్థి కడమంచి ప్రమీల 35 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఐదవ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్టిపోలు శ్రీదేవి, బిఆర్ఎస్ పార్టీ నుంచి కామిరెడ్డి జయమ్మ లు పోటీ పడగా కాంగ్రెస్ అభ్యర్థి చిట్టిపోలు శ్రీదేవి 250 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆరో వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బొంగరాల యేసు రాజు, బిఆర్ఎస్ నుంచి అన్యపాక శ్రీనివాసులు పోటీ పడగా కాంగ్రెస్ అభ్యర్థి బొంగరాల యేసు రాజు 358 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఏడవ వార్డు నుంచి చింతల చంద్రారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుంచి చిటిపోలు శ్రీనివాసులు పోటీపడ్డారు. వీరిలో చింతల చంద్రారెడ్డి 651 ఓట్ల మెజారిటీతో విజయ దుందుభి మోగించారు. ఎనిమిదవ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గౌహర్ జబిన్, బిఆర్ఎస్ పార్టీ నుంచి పిల్లి గోవిందమ్మ, బిజెపి నుంచి చెన్ను మంగమలు పోటీపడ్డారు. ఇందులో గౌహర్ జబీన్ కాంగ్రెస్ అభ్యర్థిగా 53 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చెరుపల్లి ముత్యాలు, బిఆర్ఎస్ నుంచి నల్గొండ సుధాకర్లు పోటీ పడ్డారు. ఈ పోటీలో చెరుపల్లి ముత్యాలు 195 ఓట్ల మెజారిటీతో గెలిచారు. పదో వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పిల్లి చంద్రకళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా దేపావత్ ప్రసాద్ నాయక్, బిఆర్ఎస్ నుంచి దేపావత్ కృష్ణ నాయకులు పోటీ పడగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్ నాయక్ 185 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 12వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎడవల్లి మేరీ, బిఆర్ఎస్ అభ్యర్థిగా పెరుమాళ్ళ పెద్దమ్మ లు పోటీ పడగా కాంగ్రెస్ అభ్యర్థి ఎడవల్లి మేరీ 121 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

## దేవరకొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయ దుందుభి

11కాంగ్రెస్, 6 బిఆర్ఎస్, 1 బిజెపి, 2 స్వతంత్రులు

చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో శుక్రవారం జరిగిన ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ దుందుభి మోగించి దేవరకొండ మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఇలాకాలో కాంగ్రెస్ 11 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది దీంతో ముందస్తుగా ప్రకటించిన విధంగానే కాంగ్రెస్ చైర్మన్‌గా ఉన్న శైలజ వెంకటేశ్వర్లు ఎన్నిక లాంఛనం కానుంది. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపుకు కృషి చేసిన వార్డు ఇంచార్జీలకు కాంగ్రెస్ నాయకులకు, పట్టణ ఓటర్లకు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

1వ వార్డు గుండాల పద్మ అంజయ్య (బిజెపి)
2వ వార్డు పొట్ట మురళి (బిఆర్ఎస్)
3వ వార్డు అంకూరి సుమలత రాజేష్(కాంగ్రెస్)
4వ వార్డు ఎండి. రైస్ (కాంగ్రెస్)
5వ వార్డు నేనావత్ శ్రీకన్య (స్వతంత్ర)
6వ వార్డు ఎండి. యూనుస్ (కాంగ్రెస్)
7వ వార్డు హనుమంతు సాయిచంద్రగౌడ్ (కాంగ్రెస్)
8వ వార్డు కేతావత్ అజయ్ చంద్ర (కాంగ్రెస్)
9వ వార్డు ముత్యాల చంద్రకళ (బిఆర్ఎస్)
10వ వార్డు గుడ్డేటి మాధవి సత్యం (కాంగ్రెస్)
11వ వార్డు ఎస్‌కే నవీన్ (కాంగ్రెస్)
12వ వార్డు బిజిలి అంకులమ్మ (కాంగ్రెస్)
13వ వార్డు పులిజాల భవాని జాన్(బిఆర్ఎస్)
14వ వార్డు గాజుల సావిత్రి మురళి(కాంగ్రెస్)
15వ వార్డు తబసుము (కాంగ్రెస్)
16వ వార్డు కేతావత్ రూప్లానాయక్ (బిఆర్ఎస్)
17వ వార్డు పొట్ట మధు (బిఆర్ఎస్)
18వ వార్డు వీరమోని అంజిగౌడ్ (బిఆర్ఎస్)
19వ వార్డు తాళ్ల శ్రీధర్‌గౌడ్ (స్వతంత్ర)
20వ వార్డు పున్న శైలజ వెంకటేశ్వర్లు (కాంగ్రెస్ )గెలుపొందారు.

## రేవంత్ రెడ్డి పనితీరుకు ప్రజలు పట్టం కట్టారు

డిసిసి పున్న కైలాస్ నేత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అమలు అవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్‌ని గెలిపించాయని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత అన్నారు. శుక్రవారం నల్లగొండలో వెలువడిన మున్సిపల్ కార్పొరేషన్ ఫలితాలపై ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కైలాస్ నేత మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సిఎం రేవంత్ రెడ్డి పనితీరుకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోతున్న వారి నాయకత్వానికి ప్రజామోదం లభించిందన్నారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలుగా పాలించిన కెసిఆర్ కుటుంబ దోపిడీ, బిజెపి కేంద్ర నాయకత్వం తెలంగాణపై వివక్షతకు తగిన బుద్ధి చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2029 లో జరిగే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తిరిగి ముఖ్యమంత్రిగా రెండోసారి రేవంత్ రెడ్డి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ లకు 42 రిజర్వేషన్ బిల్లు అడ్డుకున్న బీజేపీ,బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పారన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి తెరవెనుక సహకరించుకొని కాంగ్రెస్ ఓడించాలని కుట్ర పన్నాయని ఆరోపించారు.విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు జిల్లా పెల్లి పరమేష్, ఎండి ముంతాజ్ అలీ,రాంబాబు నాయుడు,చింతమల్ల వెంకటయ్య,రేవీందర్ రెడ్డి,పగిళ్ల రాజు,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు...

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కౌన్సిలర్లు కేతావత్ రూప్లానాయక్, పొట్ట మురళి, పొట్ట మధులకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, కిషన్‌నాయక్, నీలా రవికుమార్, రవీందర్‌నాయక్, ఇమ్రాన్, బూరన్, సర్పంచ్ బావోజీ, రాజు, కృష్ణ, తులసిరాం, నాగార్జున, జమీర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

## యాంత్రికరణను సద్వినియోగంచేసుకోవాలి

**ప్రజాపక్షం/త్రిపురారం :** రైతులు వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించడానికి యాంత్రికరణను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రాజయ్య అన్నారు. అనంతరం మండలంలోని వరి పరిశోధన స్థానం కంప సాగర్‌లో శుక్రవారం ఆధునిక వ్యవసాయ పనిముట్లపై కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు కిసాన్ మేళాలో ప్రదర్శించిన వివిధ రకాల పనిముట్లపై రైతులకు వివరించారు. అనంతరం డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం వలన పెట్టుబడి ఖర్చు తగ్గి ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. ప్రతి ఏటా ఒకే పంట సాగు చేయకుండా పంట మార్పిడి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వరి పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ లింగయ్య,రాములమ్మ,హిమబిందు,సర్పంచ్ శ్రవణ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి గంట్ల అనంతరెడ్డి విజయం

**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ వార్డు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గంట్ల అనంతరెడ్డి ఘనవిజయం సాధించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులను వెనక్కి నెట్టి, స్థానిక ప్రజల మద్దతుతో స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందారు. విజయ వార్త వెలువడగానే 36వ వార్డులో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. అనంతరెడ్డికి మద్దతుదారులు పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులకు కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ,నాపై విశ్వాసం ఉంచి ఓటు వేసిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు.36వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను అని అ న్నారు.

## చిట్యాల మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం



**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 12 కౌన్సిలర్ స్థానాలకు గాను 9 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, రెండు బిఆర్ఎస్, ఒక్క స్థానాన్ని ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుచుకున్నారు. ఇందులో 1వ వార్డు నుండి బరిలోకి దిగిన ట్రాన్స్‌జెండర్ నాగిళ్ల సుధాకర్, కాంగ్రెస్ బలపర్చిన సిపిఎం అభ్యర్థి జిట్ట నగేష్‌పై 102 ఓట్ల మెజార్టీతో గెలిచి ప్రజలందరిని ఆశ్చర్యచకితులను చేశారు. ఇక 2 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి షబానా తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి జడల పూలమ్మపై 96 ఓట్ల మెజార్టీతో, 10వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి నిమ్మనగోటి శ్రీను కాంగ్రెస్ అభ్యర్థి సిలివేరు శేఖర్‌పై 97 ఓట్లతో గెలుపొందారు. మిగతా వార్డులన్నింటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. వాటి వివరాలివిధంగా ఉన్నాయి. 3వ వార్డులో గాలి యాదయ్య తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి శేపూరి జయమ్మపై 302 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, 4వ వార్డులో కోనేటి ఎల్లయ్య బిఆర్ఎస్ అభ్యర్థి నలావత్ కృష్ణపై 181 ఓట్లతో, 5వ వార్డులో గుండెబోయిన శ్రీలక్ష్మి బిఆర్ఎస్ అభ్యర్థి చిర్రబోయిన సమతపై 34 ఓట్లతో, 6వ వార్డులో జెరిపోతుల సత్యనారాయణ బిఆర్ఎస్ అభ్యర్థి జడల సంతోష్‌పై 89 ఓట్లతో, 7వ వార్డులో దేశపాక లత బిఆర్ఎస్ అభ్యర్థి కూరెళ్ళ జ్యోతిపై 11 ఓట్లతో, 8వ వార్డులో కుక్కల మోహన్ బిఆర్ఎస్ అభ్యర్థి కందాటి రమేష్‌రెడ్డిపై 142 ఓట్లతో, 9వ వార్డులో ఏర్పుల పరమేష్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆగు అశోక్‌పై 253 ఓట్లతో, 11వ వార్డులో మునగాల (బొబ్బల) సందీప్ బిజెపి అభ్యర్థి దుద్దు భాగ్యమ్మపై 459 ఓట్లతో, 12వ వార్డులో పందిరి గీత బిఆర్ఎస్ అభ్యర్థి మెండె సుజాతపై 45 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులను శాసనసభ్యులు వేముల వీరేశం సన్మానించి అభినందనలను తెలియజేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని సరంపేట గ్రామపంచాయతీలో ఎస్సి కాలనీలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుండి ఐదు లక్షలు రూపాయలు సిసి రోడ్డుకు మంజూరు అయినందున శుక్రవారం సర్పంచ్ నక్క రాములమ్మ రవి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకవర్గం కలిసికట్టుగా సహకరిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధిపథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, వార్డు మెంబర్లు కత్తుల శివరాణి, వెంకటేష్, నక్క వెంకటేష్, రావుల రాజు, ప్రసాద్, పోకల అరుణమ్మ, నక్క యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవాలకు శివాలయం సిద్ధం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి మహోత్సవాలకు సిద్ధమైంది. ఈ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. 15న మహాశివరాత్రి పురస్కరించుకొని అర్ధరాత్రి శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం తలంబ్రాలు, హారతులతో కన్నులపండువగా జరగనుంది.మూడు రోజులపాటు విశేష అభిషేకాలు, రుద్రహోమం, గోపూజ, అన్నాభిషేకం, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు, పందిర్లు ఏర్పాటు చేస్తున్నారు. తాగునీరు, ప్రసాదం, భద్రతా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో ధర్మకర్తలు కందాళ ప్రవీణ్ రత్నారెడ్డి, చెన్న చంద్రశేఖర్ (రవిచం), కొండ వెంకన్న గౌడ్, బొప్పని యాదగిరి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు కమిటీ పేర్కొంది.



## కాంగ్రెస్ పార్టీలోకి మారిన 9వ వార్డు స్వతంత్ర అభ్యర్థి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నిన్న వెలువడిన పోచంపల్లి పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలలో 9వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కౌన్సిలర్‌గా గెలిచిన జింకల లావణ్య యాదగిరి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌన్సిలర్‌గా కొన్ని గంటల్లోనే అనూహ్య పరిణామంతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు భారత లవ కుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, బాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వకీరు మల్లారెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డిలు పాల్గొన్నారు.

## మొరిశెట్టి నివేదితలక్షాది ఘన విజయం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి మొరిశెట్టి నివేదితలక్షాది ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. 46వ వార్డు నుండి ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. ఈ వార్డులో బిఆర్ఎస్ నుండి ఆంగోతు సంధ్య, బిజెపి నుండి పోలోజు మౌనిక, స్వతంత్ర అభ్యర్థిగా వూర గాయత్రిలు పోటీచేశారు. వార్డులో మొత్తం 1013 ఓట్లు పోలుకాగా ఆమె సమీప ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి పోలోజు మౌనికపై 426 ఓట్ల మెజార్టీ సాధించారు. భర్త లక్షాది కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. విజయానికి కారకులైన ఓటర్ దేవుళ్లకు, తన గెలుపుకు కృషి చేసిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నివేదిత గెలుపు పట్ల సూర్యాపేట పట్టణంలోని ఆర్యవైశ్యులు వేరువేరు ప్రకటనలలో హర్షం వ్యక్తం చేశారు.

## నేస్తం సొసైటీ కార్యాలయంలో పౌష్టికాహారం పంపిణీ

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా కేంద్రంలోని నేస్తం సొసైటీ కార్యాలయంలో హెచ్ఐవి బాధిత చిన్నారులకు కత్రం సాయికృష్ణరెడ్డి హరిప్రియ(అమెరికా)కూతురు రియా జన్మదినం సందర్భంగా పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గుర్రం నర్సింహా రావు, జిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పిల్లలు అందరు మనోధైర్యాని కోల్పోకుండా మంచి పౌష్టికహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా జీవిస్తూ ఉన్నతమైన విద్యనభ్యసించి భవిష్యత్‌లో గొప్ప ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హెచ్ఐవి భాదితులకు నేస్తం సొసైటీ అందిస్తున్న వివిధ సేవలను కొనియాడారు. భవిష్యత్‌లో నిర్వహించే కార్యక్రమానికి మా వంతు సహాయాసహకారాలు అందిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపిఓవిద్య, హాస్పిటల్ ఆర్ఎంఒ డాక్టర్ కిరణ్, నేస్తం సొసైటీ అధ్యక్షులు వెంకన్న, కార్యదర్శి చామంతి, కౌన్సిలర్, సామాజికవేత్త లింగస్వామి, చిన్నారులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# భువనగిరి పురపీఠంపై 'హస్తం' పట్టు

### 22 వార్డుల్లో కాంగ్రెస్ జయకేతనం
### కరిగిపోయిన కారు జోరు..
### సగం తగ్గిన కమలం బలం

**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. శుక్రవారం వెలువడిన పురపాలక ఎన్నికల ఫలితాల్లో హస్తం పార్టీ అఖండ విజయాన్ని సాధించి, పుర పీఠాన్ని కైవసం చేసుకుంది. నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా సాగించిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకోగా, ప్రత్యర్థి పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిలు గతంలో ఉన్న బలాన్ని కూడా కాపాడుకోలేక చతికిలపడ్డాయి.

**ఏకపక్షంగా ఫలితాలు..**

మొత్తం 35 వార్డులున్న భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఏకంగా 22 స్థానాలను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. గత పాలకవర్గంలో ఆధిపత్యం చలాయించిన బిఆర్ఎస్ ఈసారి కేవలం 4 స్థానాలకే పరిమితం కావడం విశేషం. గతంలో 20మంది వరకు కౌన్సిలర్లు ఉన్న గులాబీ దళం, ఈ ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమై గట్టి ఎదురుదెబ్బ తిన్నది. అటు బీజేపీ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. గతంలో 8 వార్డుల్లో పాగా వేసిన కమలం పార్టీ, ఈసారి కేవలం 4 స్థానాల్లోనే విజయం సాధించి సగం బలాన్ని కోల్పోయింది.

**స్వతంత్రుల హవా.. పార్టీలో చేరికలు**

ఈ ఎన్నికల్లో ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించి తమ సత్తా చాటారు. ఫలితాలు వెలువడిన వెంటనే రాజకీయ సమీకరణాలు వేగంగా మారాయి. ఐదో వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన తాహీరా బబ్లు, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇతర స్వతంత్రులు కూడా అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతుండటంతో కాంగ్రెస్ బలం మరింత పెరగనుంది.

**విజయ ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు**

ఫలితాల ప్రకటన అనంతరం భువనగిరి పట్టణంలో కాం గ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అభివృద్ధికి పట్టం కట్టిన భువనగిరి ప్రజలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**వార్డుల వారిగా గెలిచిన విజేతల వివరాలు**

**వార్డు నం. విజేత పేరు పార్టీ**

1 ఏలే భువనేశ్వరి బిఆర్ఎస్
2 పోలిశెట్టి అనిల్ కాంగ్రెస్
3 పాల్య వెంకటేష్ కాంగ్రెస్
4 నాయిని అరుణ పూర్ణ చందర్ స్వతంత్ర అభ్యర్థి
5 తుమ్మల యాస్మిన్ నగేష్ బిజెపి
6 జంగిటి వినోద్ కుమార్ కాంగ్రెస్
7 కుక్కదూవు పద్మ సోమయ్య కాంగ్రెస్
8 తాహీరా బబ్లు స్వతంత్ర అభ్యర్థి
9 బొంతల నర్సింగ్ రావు కాంగ్రెస్
10 బింగి నరేష్ కాంగ్రెస్
11 గంజి శ్రీవాణి గణేష్ రెడ్డి కాంగ్రెస్
12 తోటకూరి విజయలక్ష్మి వెంకటేశం కాంగ్రెస్
13 గుర్రాల సంతోష శ్రీనివాస్ కాంగ్రెస్
14 తుమ్మేటి పాండు స్వతంత్ర అభ్యర్థి
15 నజీయా రహమాన్ కాంగ్రెస్
16 బోజిన శారద బీజేపీ
17 చెన్న స్వాతి మహేష్ బిఆర్ఎస్
18 పాశం అమర్నాథ్ స్వతంత్ర అభ్యర్థి
19 బండారు స్వర్ణలత బీజేపీ
20 పచ్చల జగన్ మోహన్ కాంగ్రెస్
21 వంగేటి సుచరిత బీజేపీ
22 జాలిగం విఘ్నేష్ కాంగ్రెస్
23 బర్రె పూజిత జహంగీర్ కాంగ్రెస్
24 చల్లగుల కృష్ణవేణి రాఘుబాబు కాంగ్రెస్
25 బెండె స్వరుప లాల్ రాజ్ కాంగ్రెస్
26 చిమల రాజు బీఆర్ఎస్
27 ఎం.డి. బురనోద్దీన్ కాంగ్రెస్
28 సుదగాణి సరిత రాజు కాంగ్రెస్
29 పొతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్
30 లయాక్ అహ్మద్ కాంగ్రెస్
31 సుమయ్య తబస్సుం కాంగ్రెస్
32 బర్రె సంఘవి కరుణాకర్ స్వతంత్ర అభ్యర్థి
33 నాకోటి నాగేష్ బీఆర్ఎస్
34 సరగడ రాజ్యలక్ష్మి అమర్ కాంగ్రెస్
35 తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ కాంగ్రెస్

# ఎన్నికల్లో అమరుల కుటుంబాలకు పరాభవం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** దేశం కోసం సేవలు చేసిన అమరుల కుటుంబ సభ్యులు ప్రజాసేవ చేసేందుకు సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయగా వారిని ఓటర్లు ఆదరించలేదు. దీంతో వారికి ఘోర పరాభవం ఎదురైంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో చైనా సరిహద్దుల్లో అమరుడైన కల్నల్ సంతోష్ బాబు మాతృమూర్తి బిక్కుమళ్ళ మంజుల 44వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ఆమె తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి గునగంటి హేమ చేతిలో 345 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. హేమకు 743 ఓట్లు రాగా, మంజులకు 389 ఓట్లు వచ్చాయి. ఈమె గెలుపు కోసం మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డితోపాటు తెలంగాణ విద్యార్థి సంఘ నాయకులు అమ్మను గెలిపిద్దాం... అంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అయినా ఓటర్లు ఆమెను ఆదరించలేదు. అలాగే కార్గిల్ అమరవీరుడు గోపయ్య చారి కూతురు పోలోజు మౌనిక 46వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ఆమె కూడా ఓటమి పాలైంది. ఆమెపై కాంగ్రెస్ అభ్యర్థి మొరిశెట్టి నివేదిత 426 ఓటర్ల మెజార్టీతో విజయం సాధించారు. మౌనికకు కేవలం 199 ఓట్లు రాగా, నివేదితకు 625 ఓట్లు వచ్చాయి. వీరి ఓటమిపై సూర్యాపేటలో పెద్దఎత్తున చర్చ సాగుతుంది. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాన్ని కూడా ఓటర్లు ఆదరించకుండా అవమానించారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓటుకు నోటు... మద్యానికి ఓటర్లు అమ్ముడుపోయేంత కాలం ఇలానే ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు.

## హజ్రత్ గాలిబ్ దర్గా ఉర్సు గంధం ఊరేగింపు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గ్రామ ప్రజలు నేటి నుండి వారం రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవాల గంధం ఊరేగింపు కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై ముస్లిం మత పెద్దలు పూజ నిర్వహించి సులేమాన్ ఇంటి నుండి గంధం ఊరేగింపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నిర్వాహకులు షరీఫ్, మహమ్మద్ అర్షద్, అడ్డు, అల్తాఫ్, జహంగీర్, ఫారుక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి పురపోరులో గెలుపు వీరులు

### నరాలు తెగే ఉత్కంఠలో ఫలితాలు వెల్లడి
### 13 వార్డులకు 6 కాంగ్రెస్, 5 టీఆర్ఎస్, బిజెపి 1, స్వతంత్ర అభ్యర్థి 1 కౌన్సిలర్లుగా గెలుపు
### చైర్మన్ పీఠానికి కీలకంగా మారిన బిజెపి కౌన్సిలర్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఒక్కటే బృతంగా సాగిన ఎన్నికల ఫలితాలు పోటీ చేసిన అభ్యర్థులు నరాలు తెగే విధంగా ఒత్తిడికి గురయ్యారు. శుక్రవారం భువనగిరిలో జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలు పోచంపల్లి పురపాలక సంఘం రెండవ సాధారణ ఎన్నికలలో కౌన్సిలర్లుగా 6 కాంగ్రెస్, 5 టిఆర్ఎస్, 1 బీజేపీ, 1 స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. మొదటి రెండవ మూడవ గ్రౌండ్లలో మిశ్రమ ఫలితాలు రావడంతో అధికార ప్రతిపక్ష విపక్ష పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది.శ్రీరామ మంజుల లింగ స్వామి 446,(బిజెపి),కొండమడుగు ఎల్ల స్వామి 594 (కాంగ్రెస్),రావుల జంగయ్య 686 (కాంగ్రెస్) పెద్దల చక్రపాణి 531(బిఆర్ఎస్), బాత్క లింగ స్వామి 596(బిఆర్ఎస్) కర్నాటి వరలక్ష్మి 577(బిఆర్ఎస్), రాపోలు కావ్య వేణు 470(బిఆర్ఎస్), దేవరాయ కుమార్ 508( కాంగ్రెస్), జింకల లావణ్య యాదగిరి452 (స్వతంత్ర) కొయ్యడ రజిని శ్రీనివాస్ 856 (కాంగ్రెస్), కుడికాల అఖిల బలరాం 556(బిఆర్ఎస్), తడక వెంకటేశ్వర్లు 630(కాంగ్రెస్), సూరేపల్లి రాధిక రమేష్ కాంగ్రెస్ 520 (కాంగ్రెస్) ఓట్లతో గెలుపొందారు. హోరహోరే ఎన్నికల ఫలితాలలో క్షణక్షణం ఫలితాలు దాదాపుగా అందరు అభ్యర్థులకు సమానంగా రావడంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా 12వ వార్డులో కౌన్సిలర్ లు చైర్మన్ కైవసం చేసుకుని వ్యక్తులు కావడంతో ఓటర్లు పోటాపోటీగా తీర్పించారు. అంతిమంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీప ప్రత్యర్థి పై 23 ఓట్లతో గెలుపొందటం విశేషం.10వ వార్డు అభ్యర్థి కొయ్యడ రజనీ శ్రీనివాస్(కాంగ్రెస్) సమీప బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిపై 629 అత్యధిక ఓట్ల తేడాతో కౌన్సిలర్ గా విజయం సాధించారు.ఇక 9వ వార్డులో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన స్వతంత్ర అభ్యర్థి జింకల లావణ్య యాదగిరి కే ఓటర్లు జై కొట్టి ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిచి అనూహ్య విజయం సాధించారు. మరో విశేషం 1వ బీజేపీ పార్టీ అభ్యర్థి శ్రీరామ మంజుల లింగస్వామి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలను పక్కకు నెట్టి వీర విహారం చేసి చైర్మన్ పీఠానికి కీలకంగా మారారు. ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి మ్యాజిక్ ఫిగర్ను అధిగమించారు. పురపాలక సంఘం నూతన పాలక మండలి లో కొలువుదీరనున్న కౌన్సిలర్ అభ్యర్థుల గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులు సంబరాలు చేసుకున్నారు. పురపాలక సంఘ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అన్ని శక్తులు వడ్డీనా అత్యధిక సీట్లు సాధించకపోవడం గమనార్హం. పురపాలక సంఘ పోటీలు టిఆర్ఎస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చింది. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్లు నిత్యం ప్రజల్లో ఉంటూ బలమైన నాయకులుగా ప్రజల హృదయాలను మరోసారి గెలిచారు అని చెప్పటానికి ఈ ఫలితాలే నిదర్శనం

# ఒంటరి పోరులో సత్తా చాటిన సిపిఐ

**-సిపిఐని ఓడించేందుకు అపవిత్ర కలయికలు**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఒంటరి పోరుతో సిపిఐ సత్తా చాటింది. ఆది నుంచి సిపిఐకి బలమైన పునాది కలిగిన ఈ ప్రాంతంలో సిపిఐని ఓడించేందుకు ప్రయత్నించారు. గతంలో ఏదులాపురం గ్రామ పంచాయతీగా ఉండేది. స్వాతంత్ర్య ఏర్పడిన నాటి నుంచి ఈ గ్రామ పంచాయతీ సిపిఐకి పెట్టని కోటగా ఉంది. పలుమార్లు సిపిఐని ఓడించేందుకు ప్రయత్నించిన ప్రత్యర్థులు గెలుపొందలేకపోయారు. ఏదులాపురం పంచాయతీతో పాటు సిపిఎం నేత తమ్మినేని వీరభద్రం స్వగ్రామం తెల్దారుపల్లి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా స్వగ్రామం ముత్తగూడెంతో పాటు పలు గ్రామాలను కలిపి మున్సిపాలిటీని ఏర్పాటు చేశారు. ఏదులాపురం పాత పంచాయతీ పరిధిలోని ఐదు స్థానాల్లో సిపిఐ పోటీ చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పార్టీతో జరిపిన చర్చల్లో పాత పంచాయతీ పరిధిలోని స్థానాల్లో సిపిఐకు అవకాశం కల్పించాలని కోరింది. కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్లే చేసి ఒంటరిని చేసి సిపిఐని దెబ్బతీయాలని ప్రయత్నించింది. సిపిఐ ఒంటరిగా బరిలోకి దిగి ఐదింటిలో మూడు స్థానాల్లో విజయం సాధించింది. సిపిఐకి చెందిన దండి రంగారావు, మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ లు విజయం సాధించగా మరికొన్నింటిలో పోరాడి ఓటమి చెందింది. మూడు మినహా మిగిలిన స్థానాల్లో సిపిఐ ఓటమికి అపవిత్ర పొత్తులే కారణమయ్యాయి. ముత్తగూడెం పరిధిలోని 20, 21 వార్డుల్లో సిపిఎం, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేసి సిపిఐ అభ్యర్థులను ఓడించాయి. సిపిఎం బిఆర్ఎస్‌తో పొత్తులో ఉన్నప్పటికీ తెల్దారుపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతునిచ్చి ఒక వార్డును ఏకగ్రీవం చేసింది. ముత్తగూడెంలో బహిరంగంగానే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంది. ఇక్కడ బిఆర్ఎస్ మిగిలిన చోట్ల కాంగ్రెస్‌తో పోటీపడిన సిపిఐ పోటీచేసిన మాత్రం ప్రత్యక్షంగానో పరోక్షంగానో కాంగ్రెస్ పార్టీకి సహకరించింది. ఒంటరిగా బరిలోకి దిగిన సిపిఐ మూడు పార్టీలను ఢీకొని సత్తాను చాటింది. ఏదులాపురంలో సిపిఐ విజయంపై చర్చోప చర్చలు సాగుతున్నాయి.

# వైరా మున్సిపాలిటీలో బిఆర్ఎస్ కూటమి అభ్యర్థులు వీరే..




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో శుక్రవారం వెలువడిన ఫలితాల్లో బిఆర్ఎస్ కూటమి 7 స్థానాలు గెలుచుకుంది. గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులు వీరే...2వ వార్డు తిరుపతి శివకుమారి(బిఆర్ఎస్) 402 మెజారిటీతో విజయం, 5వ వార్డు కట్టా స్వరూపరాణి(బిఆర్ఎస్) 178 మెజారిటీతో విజయం, 8వ వార్డు చిలకా చిన్న కోటయ్య(బిఆర్ఎస్) 294 మెజారిటీతో 10వ వార్డు కిన్నెర కృష్ణ(సిపిఎం) 292 మెజారిటీతో విజయం, 11వ వార్డు దొంతబోయిన వెంకటేశ్వర్లు(బిఆర్ఎస్) 329 మెజారిటీతో విజయం, 12వ వార్డు మాదినేని సునీత(బిఆర్ఎస్) 30 ఓట్ల మెజారిటీతో విజయం, 15వ వార్డుల నల్లమోతు శైలజ(సిపిఐ) 18 ఓట్లతో విజయం సాధించారు.

# కల్లూరు మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్‌దే..




**ప్రజాపక్షం/కల్లూరు:** మున్సిపాలిటీ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాలిటీ ఫలితాలలో పీఠం కాంగ్రెస్ కాంగ్రెస్ దేనని ఓటర్లు రుజువు చేశారు. శుక్రవారం వెలువడిన ఫలితాలలో మొత్తం వార్డులు 20 కాగా కాంగ్రెస్ 12 , రెబల్ కాంగ్రెస్ ఒకటి, బి ఆర్ ఎస్ ఏడు వార్డులను, ఇరు పార్టీలు గెలుచుకున్నాయి. గెలుపొందిన అభ్యర్థులు ఒకటవ వార్డు జిల్లెల్ల స్వాతి కాంగ్రెస్ 92 ఓట్లు మెజార్టీ ,రెండవ వార్డు బీరెల్లి మాధవరావు కాంగ్రెస్ 137 ఓట్లు మెజార్టీ, మూడో వార్డు దాసరి సుధారాణి కాంగ్రెస్ 7 ఓట్లు మెజార్టీ, నాలుగో వార్డ్ భూక్యరాంబాయి కాంగ్రెస్ 115 ఓట్లు, ఐదవ వార్డు శీలం కోటేశ్వరి కాంగ్రెస్ 232 ఓట్లు మెజార్టీ, ఆరవ వార్డు భానోత్ మారోని కాంగ్రెస్ 246 ఓట్లు మెజార్టీ, ఏడవ వార్డు ధరావత్ మోహన్ నాయక్ నాలుగోట్ల మెజార్టీ కాంగ్రెస్ పార్టీ ,8వ వార్డు లక్కినేని రఘు టిఆర్ఎస్ పార్టీ 96 కోట్ల మెజార్టీ, 9వ వార్డు కళ్యాణపు నవ్య టిఆర్ఎస్ 41 ఓట్లు మెజార్టీ, 10వ వార్డు పెద్దపైన పెద్ద బోయిన లక్ష్మి నరసింహారావు కాంగ్రెస్ 42 ఓట్లు మెజార్టీ, 11వ వార్డు కృష్ణం శెట్టి లక్ష్మి 51 ఓట్లు మెజార్టీ కాంగ్రెస్ పార్టీ, 12వ వార్డు మహమ్మద్ ఇస్మాయిల్ టిఆర్ఎస్ అభ్యర్థి 99 ఓట్లు మెజార్టీ ,13వ వార్డు దారాల చిన్న లక్ష్మి టిఆర్ఎస్ అభ్యర్థి 52 ఓట్ల మెజార్టీ, 14వ వార్డు సయ్యద్ రేష్మ టిఆర్ఎస్ 141 ఓట్లు మెజార్టీ ,15వ వార్డు యాసా నాగమణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 76 ఓట్ల మెజార్టీ, 16వ వార్డు ఉబ్బన రాంబాబు రెబల్ కాంగ్రెస్ అభ్యర్థి 66 ఓట్లు మెజార్టీ, 17 వ వార్డు కనపర్తి శ్యామల టిఆర్ఎస్ అభ్యర్థి 24 ఓట్లు మెజార్టీ, 18 వ వార్డు పెడకండి రామకృష్ణ టిఆర్ఎస్ అభ్యర్థి 66 ఓట్లు మెజార్టీ, 19 వ వార్డు కంభంపాటి రాధ కాంగ్రెస్ పార్టీ 119 ఓట్లు మెజార్టీ, 20వ వార్డు గుండ్ల పుల్లారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 32 మెజార్టీ ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల అధికారుల చేత మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులుగా గెలుపొందినట్లు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. 16వ తేదీ సోమవారం చైర్మన్ ఎన్నిక జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ, ఏ ఆర్ ఓ ,మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డి సబ్ కలెక్టర్అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొని ఈ ఎన్నికలను విజయవంతం చేయడంలో విశేషమైన కృషి చేశారు ఎన్నికలకు ప్రత్యేకంగా సహకరించిన ఓటర్లకు ప్రజలకు అధికారులు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని శ్రీరాం హీల్స్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం పరిశీలించారు. అంతర్గత బిటి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డిఈ నవీన్, ఎఈ అనిత, నాయకులు మందడపు మనోహర్‌రావు, శ్రీరాం హీల్స్ సొసైటీ అధ్యక్షురాలు సుజాతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ.. కాంగ్రెస్, సిపిఐ కూటమి కైవసం

**ప్రజాపక్షం/చండూరు :** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ సిపిఐ మిత్రపక్షాల కూటమి విజయకేతనం ఎగురవేసింది. చండూరులో ఉన్న మొత్తం 10 వార్డులలో కాంగ్రెస్ 06, సిపిఐ 01, బిఆర్ఎస్ 03 అభ్యర్థులు విజయం సాధించారు. 1వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి తేలుకుంట్ల రమాదేవి చంద్రశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థి కల్లెట్ల సుజాత మారయ్యపై 109 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బుషిపాక వాసు బిజెపి అభ్యర్థి అన్నెపర్తి యాదగిరిపై 51 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 3వ వార్డులో సామ సుజాత యాదవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి దోటి సుజాతవెంకటేశ్‌పై 117 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 4వ వార్డులో సిపిఐ అభ్యర్థి జెల్ల ధనమ్మశ్రీనివాస్ బిఆర్ఎస్ అభ్యర్థి ఇరిగి వెంకటమ్మ రామన్నపై 136 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 5వ వార్డులో బిఆర్ఎస్ అభర్థి కొండ్రెడ్డి మధు కాంగ్రెస్ అభ్యర్థి కాట్రోత్ సుగుణ చక్రవర్తి పై 358 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీను బిజెపి అభ్యర్థి కోమటి సత్యనారాయణపై 471 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కోడి సుష్మావెంకన్న బిఆర్ఎస్ అభ్యర్థి తాడిశెట్టి నందిని సంతోష్‌పై 307 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి భూతరాజు దశరథ బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థి బోడ ఆంజనేయులుపై 180 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కలిమికొండ పారిజాత జనార్ధన్ బిజెపి అభ్యర్థి గంజి దుర్గా వెంకటేశ్ పై 240 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కటకం రమేష్ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్తపాటి సతీష్‌పై 25 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

## బస్వపూర్‌కు మల్లన్న సాగర్ జలాలు

### గేట్లు ఎత్తిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/యాదాద్రి :** ఆలేరు నియోజకవర్గ రైతాంగం చిరకాల వాంఛ నెరవేరింది. మల్లన్న సాగర్ 15వ కాల్వ ద్వారా బస్వపూర్ రిజర్వాయర్‌కు సాగునీటి విడుదల ప్రారంభమైంది. శుక్రవారం జగదేవ్పూర్ మండలం పీర్లపల్లి గ్రామం వద్ద ఉన్న 15వ కాల్వ ప్యాకేజీ పాయింట్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గేట్ వాల్‌ను తిప్పి నీటిని విడుదల చేశారు. అంతకుముందు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, పుష్పాభిషేకం చేశారు. రైతుల నుంచి వచ్చిన విన్నపాల మేరకు స్పందించిన ఎమ్మెల్యే, వెంటనే అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు చర్యలు చేపట్టారు. ఈ జలాల రాకతో తుర్కపల్లి, యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందనుంది. దీంతో ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలకు శాశ్వత ఉపశమనం లభించినట్లయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే తమ ఆకాంక్ష అని, సాగునీరు లేక పంటలు ఎండిపోకూడదనే ఉద్దేశంతోనే సకాలంలో నీటిని విడుదల చేశామని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఈ నీటిని సద్వినియోగం చేసుకుని, మంచి దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాలువ వెంట జలజల పారుతున్న నీటిని చూసి రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎం కప్ వాలీబాల్ కేటగిరిలో స్టేట్‌కి ఎంపికైన అరుణోదయ విద్యార్థి



**ప్రజాపక్షం/పెనుబల్లి :** సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వియం బంజర అరునోదయ పాఠశాల కు చెందిన విద్యార్ధి పట్రా ప్రేమ్ ఎంపిక అయినట్లు యాజమాన్యం శంకర్ తెలిపారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు గాను ప్రిన్సిపాల్ శంకర్ ఈ సందర్భంగా పట్రా ప్రేమ్‌ను అభినందించారు.

## బ్యాంకు సేవల భద్రతపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** మండల కేంద్రం ఎర్రుపాలెం డిసిసి బ్యాంక్ ఆవరణంలో బ్రాంచ్ మేనేజర్ నీలం దివ్య అధ్యక్షతన బ్యాంక్ వినియోదారులకు బ్యాంక్ సేవలు నగదు భద్రతపై శుక్రవారం సమావేశం జరిగింది. మధిర డిసిసి బ్యాంక్ నుంచి నాబార్డు ప్రతినిధి ఎఫ్ఎల్సీ నర్సింహారావు మాట్లాడుతూ కేవైసి, నకిలీ లింకులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ జనహితానికై వినియోగదారుల భద్రతను సూచనలుఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బ్యాంక్ నగదుఉద్యోగిని మాట్లాడుతూ కొమ్మూరి మౌనిక కేవైసి అప్డేట్ చేసుకుని బ్యాంకు ప్రయోజనాలను పొందాలని కోరారు. అర్హత కలిగిన అన్ని వర్గాల వారికి అనేక రుణాలుఇచ్చి సహకరిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సూపర్వైజర్ వట్టికూటి సుధాకర్, సిబ్బంది వంగపూడి మురళీధర్, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.